File Copy
Dept. of Information and Public Relations, Govt. A.P.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

### రష్యాకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అనారోగ్యం

మాస్కో, మే 5: రష్యా కేంద్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా ఉంటున్న ప్రొఫెసర్ కొజొలోవ్ తీవ్రఅనారోగ్య స్థితిలో ఉన్నాడని బహుశా అతడు తిరిగి కోలుకొని తన పదవిని నిర్వహించు కోనడం సాధ్యమైనక పోవచ్చునని కమ్యూనిస్టు ఉన్నతవర్గాల ద్వారా తెలుస్తున్నది. కాగా మే 28న జరిగే కేంద్ర కమ్యూనిస్టు కమిటీ స్లీనులో అధ్యక్ష మండలి పునర్నిర్మాణం, పార్టీ పదవుల పునర్నియామకం సంభవమని పాశ్చాత్య పరిశీలకులు భావిస్తున్నారు. కొజొలోవ్, కృశ్చేవ్ తరువాతి ప్రధానవ్యక్తి. కృశ్చేవ్ తనపదవిని వదులుకొనె ధోరణి సమీలేదనీ, కొజొలోవ్ కూడా అనారోగ్యంతో బాధపడుచున్నందున మరో మూడో వ్యక్తి అసలు లేనేలేడనీ అభిజ్ఞులు భావిస్తున్నారు.

### సోషలిస్టుపార్టీతో ఐక్యత కుదరదని పి.ఎస్.పి.

న్యూఢిల్లీ, మే 5: సోషలిస్టుపార్టీతో విలీనీకరణ సంప్రదింపులు జరిపినందువల్ల మీ ప్రయోజనం ఉండదు కాబట్టి అటువంటి సంప్రదింపులు ఇక జరుపరాదని ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నేడు నిర్ణయం తీసుకుంది. గత మార్చిలో ఉభయపార్టీల ప్రతినిధుల సమావేశంలో కుదుర్చుకోబడిన ఒప్పందాన్ని సోషలిస్టుపార్టీ ఉల్లంఘించినట్లు పి.ఎస్.పి. జాతీయ కార్యవర్గం భావిస్తున్నది. ఎస్.పి.లో యునైటెడ్ సోషలిస్టు పార్టీ విచ్ఛిత్తికి ప్రయత్నించడం ద్వారానూ, పి.ఎస్.పి. బలంగల ఫరూకాబాద్ పార్లమెంటరీ స్థానానికి సోషలిస్టు అభ్యర్థిని నిలపడం ద్వారానూ సోషలిస్టుపార్టీ ఐక్యతా విరుద్ధచర్యలకు పూనుకున్నట్లు తెలుపబడింది.

సంపుటి 16 సంచిక 118 | హైదరాబాద్ | 6-5-1963 | సోమవారము | 4 పేజీలు 7 నయాపైసలు

# మానవజాత్యున్నతికై కలం కదిపిన మహాకవి

కాశ్మీర్ వివాదం:

## ఆరవ ఘట్టం చర్చలలో అభివృద్ధి కనిపించగలదని డంకన్ శాన్స్ ఆశాభావం

న్యూఢిల్లీ, మే 5

కాశ్మీర్ తత్సంబంధమయిన ఇతర విషయాలపై భారత పాకిస్తాన్‌ల మధ్య జరుగబోయే ఆరవఘట్టం చర్చలలో "అభివృద్ధి" కనిపించగలదన్న ఆశాభావాన్ని బ్రిటిష్ కామన్వెల్తు కార్యదర్శి శ్రీ డంకన్ శాన్స్ వ్యక్తపరిచారు.

బొంబాయి మీదుగా స్వదేశానికి బయలుదేరే ముందు ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ శాన్స్ ఇలా అన్నారు.

"కరాచీలో, ఢిల్లీలో నేను జరిపిన చర్చలలో నాకు ఆశాభావం కలిగింది. ఇబ్బందులను తొలగించుకోవలసి ఉన్నప్పటికీ, కాశ్మీరు వివాదంపై నిర్మాణాత్మక మయిన పరిష్కారాన్ని కుదుర్చుకోవడానికి ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలు తహతహతో ఉన్నాయి".

ఇండియా పర్యటన తనకెంతో సంతృప్తికరంగా ఉందని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారమైతేనే చైనా ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి సహాయం చేస్తామన్న షరతు తన ప్రభుత్వం విధించలేదని శ్రీ శాన్స్ అన్నారు.

చైనావల్ల యావత్ ఉపఖండానికీ ముప్పుకలుగనున్నదని అమెరికా, బ్రిటన్ దేశాలు అభిప్రాయపడుతున్నాయని, ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో ఇండియాకు తగు సహాయం చేయడానికి తాము ఆతురతతో ఉన్నామని ఆయనఅన్నారు.

## ఆగస్టులో ఇండియాకు నేపాల్ రాజదంపతుల రాక

న్యూఢిల్లీ, మే 5

నేపాల్ రాజదంపతులు ఆగస్టు నెలలో ఇండియా సందర్శిస్తారని, ఆ తరువాత డాక్టరు రాధాకృష్ణన్ నవంబరు నెలలో నేపాల్ సందర్శిస్తారని నేడిక్కడ అధికారికముగా ప్రకటితమైనది.

విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ ప్రకటన చేసింది.

ఆగస్టు నెల ఆఖరు వారములో త్రిభువనరాజు మహేంద్ర, రాజ్ఞి ఇండియాకు వస్తారు. పది రోజులపాటు ఇండియాలో ఉంటారని తెలుస్తున్నది.

ఇండియా పర్యటన పూర్తి చేసుకొని ఇజ్రాయిల్‌కు వెళ్తారని తెలుస్తున్నది.

శ్రీమతి హేంద్ర వెంకట్రాజు తులసీగిరికూడా వస్తారనిఅనిస్తున్నారు.

## నగర కార్పొరేషన్‌కు రూ 16 లక్షలకు పెగా రాబడి

సికింద్రాబాదు డివిజన్‌లో జరిగిన ఆస్తిపన్నుల వసూళ్ళ ద్వారా

హైదరాబాదు, మే 5

విస్తృత హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన సికింద్రాబాద్ డివిజన్‌లో 1962-63లో ఆస్తిపన్నులు (బకాయిలతోసహా) క్రింద రూ 16 లక్షలకు పైగా వసూలైనట్లు పన్నుల విధింపు అధికారి శ్రీ కె. సత్యనారాయణ తెలిపారు.

పన్నుల విధింపు పద్ధతిలో కార్పొరేషన్‌కు రూ 12 లక్షల ఆదాయము రాగలదని అంచనా వేయబడింది. పన్నుల చెల్లింపుదార్లు సహకరించుటవల్ల మరో రూ 4 లక్షలు వసూలు కావడానికి వీలేర్పడినన్నారాయన. ఈడివిజన్ సాధారణంగా యేటాపన్నుల రూపంలో రూ 10 లక్షలు దాకావసూలయ్యేవని శ్రీ సత్యనారాయణ పేర్కొంటూ పన్నుల వసూళ్ళకొరకు యిప్పుడు నిర్వహించబడ్డ ఉద్యమంలో రేటుపేయర్లకు ప్రస్తుత పరిస్థితులను తెలిపి బకాయిలను చెల్లించవలసిన అవశ్యకతనుగురించి వివరించినమీదట వారుయిచ్చిన సహకారంతో పెరుకుపోయిన బకాయిలను వసూలు చేయుటకు అవకాశ మేర్పడిందన్నారు. పన్నుల వసూలుచేసే సమయములో అనుసరించిన పద్ధతులను వివరించారాయన. సికింద్రాబాదు డివిజన్‌లో యింతవరకు రేటుపేయర్లనుంచి ఎలాంటి సర్‌చార్జీవసూలు చేయలేదని వర్తమాన సంవత్సరములో సర్‌చార్జి రూపంలో పన్నులు వసూలుచేసే అవకాశమున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

## మరో 447 మంది భారత యుద్ధఖైదీల విడుదల

న్యూఢిల్లీ, మే 5

మరో 447 మంది భారత యుద్ధఖైదీలను చైనా అధికారులు నేడు ఉదయము నేఫా డివిజన్‌కు చెందిన కామాంగ్ ఫ్రాంటియర్‌లోని చిలా సమీపములో భారత రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులకు స్వాధీనము చేశారు. ఈ ఖైదీలజట్టులో 5 గురు అధికారులు 20 మంది జూనియర్ కమిషన్ అధికారులు వున్నట్లు యీ సందర్భములో విడుదల చేయబడ్డ ప్రకటనలో పేర్కొనబడినది.

## భారతదేశంలో బ్రిటిష్ పైణికుడు

న్యూఢిల్లీ, మే 5

ప్రముఖ బ్రిటిష్ వీణా విద్వాంసుడు జూలియన్ బ్రీమ్ వచ్చేసంవత్సరము ప్రారంభంలో ఇండియాలో పాటకచేరీలు చేయనున్నారు. జనవరి 12 నుంచి 18 వరకూ బొంబాయ్ పూనాలలోనూ, జనవరి 21 నుంచి 31 వరకూ న్యూఢిల్లీలోనూ ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు కలకత్తాలోనూ ఫిబ్రవరి 16 నుంచి 21 వరకూ మద్రాసులోనూ ఆయన పాటకచేరీలు జరుగుతవి.

రాయల్ కాలేజ్ ఆఫ్ మ్యూజిక్‌లో 12 సంవత్సరాలు శిక్షణపొందిన జూలియన్ బ్రీం 1953 లో జన్మించాడు. గిటార్-వీణవంటి వాయిద్యం తండ్రి కొనిఇవ్వగా చిన్నప్పటినుండీ దాన్ని సాధనచేసి ప్రావీణ్యం సంపాదించాడు.

## ఆర్థికతారతమ్యాలున్న జాతి నిలువదు

### ధక్కర్‌బాపా విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 5

పాడినన సేవకసంఘ స్థాపకుడు ధక్కరుబాపా విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ నేడు ప్రధాని శ్రీ నెహ్రూ సామ్యవాద సరళి సమాజంలోను, ప్రజాస్వామ్యంలోను ప్రజలమధ్య ఆర్థిక, సాంఘిక వ్యత్యాసాలు అనుమతింపబడవన్నారు.

ప్రజలందరినీ ఆర్థికంగా సాంఘికంగా సమానస్థాయికి తేవడం బహుకష్టమే అయినా సామ్యవాద సరళి సమాజము దుస్థితిలోనున్న అందరికూ తారతమ్యాలు తొలగించబడవలసి ఉందని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. పేదలైనవారుల్లు, తక్కువకులవారైనవారువలన, కొందరు అణచబడినట్లయితే "స్వరాజ్యం" కొరగాని దవుతుందనీ ఆయన అన్నారు. పాతరోజులలో యీ తారతమ్యాలన్నీ ఏ పరిస్థితుల్లో ఎలా సాగాయో గాని యీ అనుసాతన ప్రపంచంలో ప్రజల మధ్య తారతమ్యాలు సాగనిస్తే తేడ్పడవనీ కారతప్పదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు. ఫ్యాక్టరీలు, భవనాలు దేశప్రగతికి కొలమానాలు కావు; ప్రజల జీవిత పరిస్థితులే దేశప్రగతికి సూచికలు అని ఆయన అన్నారు.

ఈనాడు హరిజనుల పరిస్థితి కొంత మెరుగైనదనుటూ శ్రీ నెహ్రూ ఏమైనా హరిజనాభ్యుదయం పూర్తిగా సాధించాలంటే సవర్ణ హిందువుల్లో హృదయపరివర్తన ముఖ్యమన్నారు. హరిజనులు గౌరవస్థానానికి రావాలంటే వారికి మంచి విద్య గరపబడాలి, వారే ఉన్నత పదవుల్లోకి రావాలి. ఇతరులు దయాదాక్షిణ్యాలు చూపి ఎవరినీ అభ్యున్నతికి తేజాలరు. సొంతబలం మీద ఆధారపడి స్వయం కృషిచేతనే పైకిరావాల్సి ఉంటుందని శ్రీ నెహ్రూ అన్నారు.

దేశంలో లక్షలకొద్ది కార్యాలయాల్లోనూ, పొలాల్లోను, కర్మాగారాల్లోనూ పనిచేస్తున్నారు. తమ జీవనోపాధికి అవసరమైన వేతనాలకోసమే కాకుండా స్వజాత్యుద్ధరణకు కృషి చేస్తున్నామన్న భావంతోవారు పనిచేయాలని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు. కులతత్వాలను విశ్వసించేవారు యీ దేశాభ్యున్నతి కృషికి అడ్డుతగులుతున్నట్లేనని కూడా ఆయన మందలించారు.

స్వర్గీయ ధక్కర్‌బాపా నిర్మాణాత్మక కృషికి శ్రీ నెహ్రూ జోహార్లర్పించారు.

హరిజనసేవక సంఘాధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ ప్రసంగిస్తూ హరిజనుల సమస్యలినాడు ఆర్థికమైనవేకాని మతపరమైనవి కావన్నారు. సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వినోబాగారి అంటరానితనాన్ని రూపుమాపి హరిజనులకు పరిక్రమల్లో అవకాశాలివ్వడమే సంఘలక్ష్యమన్నారు. సంఘం ఆధ్వర్యాన 81 బాలుర పాఠశాలలు, 31 బాలికా పాఠశాలలు నిర్వహించబడుతున్నట్లా యన తెల్పారు.

## ఆల్జీరియా విదేశాంగ మంత్రి ఖేమిస్తి మృతి

అల్జీర్స్, మే 5

గతమాసంలో పిస్తోలుతో గాయపరచబడిన అల్జీరియా విదేశాంగమంత్రి ఎం. మహ్మద్ ఖేమిస్తి నేడు ఆసుపత్రిలో మరణించినట్లు అధికారికంగా ప్రకటించబడింది.

ఏప్రిల్ 7న నేషనల్ అసెంబ్లీ భవన ముందు ఆయనపై హత్యాప్రయత్నం జరిగింది. నాటినుండిఆయన ఆస్పత్రిలో అపస్మారస్థితిలోనేనుండి నేడు చనిపోయాడు.

## డా. హెచ్. జె. భాభా

బొంబాయి, మే 5

అమెరికాలోని సైన్సుల నేషనల్ అకాడమీలో విదేశీ అసోసియేట్‌గా వున్న అణుశక్తి సంస్థకు అధ్యక్షులుగా డా. హెచ్.జె.భాభాఎన్నికయినారు.

అమెరికాలో నేషనల్ అకాడమీ పెద్ద వైజ్ఞానిక సంస్థగా పేరొందినది. దీనిలో యిప్పుడు విదేశీ అసోసియేట్లుగా సుమారు 60 సంస్థలు సభ్యత్వము కలిగి వున్నవి.

## ఖుల్పి తినగా అనారోగ్యం

### రాజకోటలో 70 మంది ముస్లిములకు చికిత్స

రాజకోట, మే 5

విషయుక్తమైన ఆహారపదార్థాలను స్వీకరించినట్లు అనుమానంతో ఈరాత్రి 70 మంది ముస్లిములను ఆసుపత్రిలో చికిత్సకు చేర్చారు. వీరిలో చాలమంది పిల్లలే.

నేడు బక్రీద్ సందర్భముగా వీరు "ఖుల్పి" తిన్నారట. దానితో వారికి వాంతులు, భేదులు ప్రారంభమయ్యాయి. వీరిలో ఎవరి పరిస్థితిగాని తీవ్రంగా మాత్రంలేదు.

## ఢిల్లీలో మహాకవి గురజాడ జయంతిసభలో రాష్ట్రపతిజోహార్లు

### తెలుగులో తొలి సజీవ నాటకకర్తఅనీ, అక్షరాలా జాతీయకవి అనీ ప్రముఖుల గౌరవాంజలి

న్యూఢిల్లీ, మే 5

మానవజాత్యున్నతికి, సౌభ్రాత్ర శీలానికి పాటుపడిన మహాకవిగా ఈవేళ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ గురుజాడఅప్పారాయ కవికి జోహార్లర్పించారు. తాను విశ్వసించిన సిద్ధాంతాన్ని ప్రతిపాదించి సమాజంలో చైతన్యం సాధించడానికాయన కలాన్ని వినియోగించారని డా॥ రాధాకృష్ణ పేర్కొన్నారు.

నేడు ఢిల్లీ నగరంలో జరిగిన అప్పారాయ జయంత్యుత్సవ సమావేశానికి రాష్ట్రపతి అధ్యక్షత వహించారు. సమకాలీన సామాజిక దురలవాట్లమీద మహాకవి వ్రాసిన వ్యంగ్య రచనలను రాష్ట్రపతి తమ ప్రసంగంలో ప్రస్తావించారు. కుల మత పరిమితులతో తలముల్కవుతున్న ప్రజల నుద్ధరించడానికి గురజాడకవి కృషిచేశారన్నారు.

రాజధానిలోని దాదాపు డజను సాంస్కృతిక విద్యాసంస్థలు నేడు గురజాడ జయంతి జరిపాయి.

సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు స్వాగతోపన్యాసమిచ్చారు. విప్లవ భావుకత కలిగిన మహాకవి గురజాడ అప్పారావుతెలుగు వ్యావహారిక జాతీయ వచనాన్ని వాడి సాహిత్యాన్ని సృష్టించారని ఆయన పేర్కొన్నారు. ఆయన సృష్టించిన అనేక పాత్రలు దాదాపు తెలుగువారి ఇళ్ళల్లో సాధారణంగా ప్రచారం కన్నాయి. ఆయన రచనల ప్రభావానికిదే తార్కాణ అనిఆయనఅన్నారు.

పాఠక కార్యకర్త్రిణి శ్రీమతి మహేశ్వరమ్మ కుప్పుస్వామి మహాకవి వ్యావహారిక భాషను వాడి తన రచనల ద్వారా ప్రజలలో చైతన్యం సాధించారన్నారు.

మహాకవి గురజాడ అప్పారావు అక్షరాలా జాతీయ కవి అని డా॥ బూర్గుల రామకృష్ణరావు (ఎం.పి) పేర్కొన్నారు. తన వాతావరణానికే తన ఆలోచనల్ని పరిమితం చేయక, ఆయన ముందు చూపుతో కూడా సాహిత్యాన్ని సృష్టించారని డా॥ బూర్గుల జోహార్లర్పించారు.

సాహిత్య అకాడమికి చెందిన డా॥ ప్రభాకరమాచ్వే మహాకవి తీసుకున్న విశ్వజనీన వస్తు విశేషాల్ని విపులపరిచారు. తెలుగుభాషలో నవీన నాటక రచన చేసిన తొలి మహాకవి ఆయనే నని శ్రీప్రభాకరమాచ్వే జోహార్లర్పించారు.

సజ్జాద్ జహీర్ కూడా గురజాడ అప్పారాయ కవి సంఘ సంస్కారకృషిని ఉద్గడించారు.

ఆంధ్రవిద్యాసంస్థ తరఫున డా॥ సూరి భగవంతం, ఆంధ్రజ్యోతి పత్రికా సంపాదకుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు [ఎం.పీలు] మానవ ప్రకృతి పరిశీలనలో మహాకవి చూపిన నిశిత ప్రతిభను వ్యక్తపరిచారు. పాఠశాలా గ్రంథాలలోను, కాలేజీల్లోనూ వ్యావహారికాన్ని ప్రవేశపెట్టాల్సిందిగా శ్రీ నార్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి విజ్ఞప్తి చేశారు.

ఒక సావెనీర్ కూడా ఆవిష్కరించబడింది. నేటి ఉదయం గురజాడ జయంతి సందర్భంగా డా॥ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షతన ఒక గోష్ఠి సమావేశంకూడా జరిగింది. ఢిల్లీ ఫిఫ్త్ కమిషనర్ శ్రీభగవాన్ సహాయగోష్ఠిని ప్రారంభించారు.

## డంకన్ శాన్స్ జూరిచ్ ప్రయాణం

### నేడే పాకిస్తాన్ విమానంలో

బొంబాయి, మే 5

బ్రిటిష్ కామన్వెల్తు కార్యదర్శి డంకన్‌శాన్స్ యీ రాత్రి జూరిచ్ బయలుదేరవలసి ఉండగాని ఆయన ప్రయాణం రేపటికి వాయిదా వేసుకున్నాడు.

డంకన్‌శాన్స్ నిన్న ఢిల్లీ నుండి యిక్కడికివేరాడు. నేటిరాత్రి జూరిచ్ పోవలసి ఉన్న శాన్స్ రేపు పాకిస్తాన్ విమానంలో బయలుదేరుతాడు.

## భారత-యుగోస్లావియా దేశాలమధ్య వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, మే 5

ఉభయదేశాల మధ్య వాణిజ్యము పెంపొందించుకోవడానికి గాను యుగోస్లావియా- భారత దేశాలు నిన్న ఒక వాణిజ్య ఒప్పందముపై సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందం ఐదేళ్ళపాటు అమలులో ఉంటుంది. ప్రస్తుతము ఉభయ దేశాలమధ్య జరుగుతున్న 30 కోట్ల రూపాయల వ్యాపారాన్ని 1966వ సంవత్సరాంతకల్లా (అంటే ఒప్పందం చేసుకొన్న మొదటి మూడేళ్ళలోగా) దాదాపు 50కోట్ల రూపాయలమేరకు వాణిజ్యాన్ని పెంపొందించుకోవడమే ఈ ఒప్పందం లక్ష్యమని తెలుస్తున్నది.

## జపాన్‌చే మిశ్రమ ఉక్కుమిల్లుస్థాపన

### దూర్గాపూర్ సమీపాన మూడేళ్లలో నిర్మాణం జరుగుతుందని రాయబారి ప్రకటన

సిమ్లా, మే 5

భారతప్రభుత్వంతోకలిసిజపాను ప్రభుత్వం దుర్గాపూర్ సమీపాన ఒకమిశ్రమ ఉక్కు కర్మాగాన్ని స్థాపించదలుస్తున్నట్లు జపాన్ రాయబారి డా॥ కోటో మట్సుదియారా నిన్న తెలియజేశాడు.

ఈమిశ్రమఉక్కుమిల్లువచ్చేమూడు సంవత్సరాల్లోగా స్థాపించబడగలదట. ఆసియాలోకెల్ల యీ మిల్లు పరిమాణంలో రెండవ కాగలదని కూడా జపాన్ రాయబారి అన్నాడు.

ఈ మిశ్రమ ఉక్కుమిల్లు నిర్మాణానికై యంత్రాలను, సాంకేతిక నిపుణులను జపాన్ ప్రభుత్వం సప్లయి చేస్తుందట. మిల్లులో పనిచేసే భారతీయ కార్మికులకు వేతనాలను భారత ప్రభుత్వం చెల్లిస్తుందట.

వారంలోనే ఆతడు ఆ సుపత్రిలో చేరాడు.

## మత విరహిత విధానాన్ని వదిలేది లేదు

### కాంగ్రెసుకార్యవర్గ సభ్యుల అత్యవసర సమావేశంలో కాశ్మీర్‌ను గురించి శ్రీ నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

ఢిల్లీలో ఉంటున్న కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల అత్యవసర సమావేశమొకటి యీవేళ ప్రధాని శ్రీ నెహ్రూ బసలో జరిగింది.

చైనా- ఇండియా సరిహద్దు వివాదంలో తాజా పరిస్థితిని గురించి, అలీ సబ్రీతో తాను జరిపిన మంతనాల్ని గురించి శ్రీ నెహ్రూ వీరికి వెల్లడించారు.

ఇండో- పాకిస్తాన్ సంబంధాలను గురించి శ్రీ నెహ్రూ తెలియబరుస్తూ బ్రిటిష్ కామన్వెల్తు కార్యదర్శి డంకన్ శాన్స్‌తోను, అమెరికా స్టేట్ సెక్రటరీ డీన్‌రస్క్‌తోను, బ్రిటిష్ సర్వసేనాని మౌంట్ బాటెన్‌తోను తాను సాగించిన చర్చల సరళిని వివరించారట.

కాశ్మీర్ చర్చల ధోరణిని విపులపరుస్తూ శ్రీ నెహ్రూ కాశ్మీరు సమస్య పరిష్కారం నిమిత్తం భారతప్రభుత్వం తన మతవిరహిత విధానాన్ని వదులుకోబోదని కాంగ్రెసు కార్యవర్గసభ్యులకు స్పష్టం చేశారని తెలుస్తున్నది.

గతరాత్రి పాట్నా నుండి తిరిగి వచ్చిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యకూడా యీ సమావేశానికి హాజరయ్యారు.

## జాకబ్‌సన్ మృతి

### అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టరు

వాషింగ్టన్, మే 5

అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టరు పి. జాకబ్‌సన్ నేడు గుండెపోటు వ్యాధితో ఒక లండన్ ఆసుపత్రిలో చనిపోయినట్లు తెలుపబడింది.

జాకబ్‌సన్ వయస్సు 69. వాణిజ్య వ్యవహారాలపైన విశ్రాంతి పర్యటనపైన ఆయన ఐరోపాపెళ్ళాడు. గత

మరు అందంగా కనిపించాలంటే
ఫ్యాషన్స్
ఎలక్ట్రిక్ డ్రై-క్లీనర్స్
చెతమ బట్టలను శుభ్రంచేయించుకోండి
హైదరాబాద్ సికింద్రాబాద్ లలో అన్నిచోట్ల బ్రాంచులుగలవు

కష్టాల మీద కష్టాలు వచ్చిన స్త్రీ
అసలే ఆడపిల్ల, ముక్కుకు సూటిగాపొయ్యే ధీరురాలు, అయినా- అనేకమంది కన్నుగప్పి గెలిచేశారు. ఒక దుర్మార్గుణ్ణి తప్పించుకోడానికి ఆబన్యం అయితే- గయ్యాళి మేనత్త అపవాదులు వేసింది. స్నేహితురాలు ఇంటికివస్తే చదువే మాన్పివేసింది. ఉద్యోగం కోసం వెళ్ళితే కామాంధుడు యజమాని అయ్యాడు. పారిపోయి చల్లని యింట్లో చక్కగా బ్రతుకుతూంటే ప్రియుడు బలవంత చేసి, గుళ్ళోపెళ్ళి చేసుకున్నాడు. అతని మేలుకోసం పోరు మెడపకపోతే లోకం "కులట" అని తిట్టిపోసింది. అనాథగా విధవరాలు-పోయింది ఆదరించే వారు లేక పోగా, "అది నా భార్య"నని మళ్ళీ దుర్మార్గుడు వెంటబడ్డాడు. విధవరాలని సేవకురాలుగా పెడుకుతున్నా ఆమెను కష్టాలు వదల్లేదు. దెబ్బమీద దెబ్బతిని-టూ - అగ్ని పరీక్షలకు గురైన సుశీల (అంజలీదేవి) పాత్రను
వాల్టా ప్రొడక్షన్స్ వారి
"పరువు ప్రతిష్ఠ" లో
చూడండి!!
గురువారం 9-5-63 నుంచి
సాగర్-(హైదరాబాద్)
ప్యారడైజ్- (సికింద్రాబాద్)
లలో విడుదల!!

# మీకేమి తెలుసా...

## చెకోస్లావేకియాలో ధూమ మద్యపానాలు గౌరవం కావు

చెకోస్లావేకియాలో ధూమ పానానికీ మద్యపానానికీ వ్యతిరేకంగా ఉద్యమం సాగుతున్నది.

సాధారణంగా పారిశ్రామిక ప్రాంతాలలోనూ, పెద్ద నగరాలలోనూ మద్యపానం ఎక్కువ. పెద్ద పారిశ్రామిక కేంద్రమయిన చెకోస్లావేకియా రాజధాని ప్రాగ్ నగరంలో పరిస్థితి యిందుకు పూర్తిగా భిన్నముగా పుడడం గమనార్హమయిన విషయం,

దేశం మొత్తంమీద కంటె ప్రాగ్ నగరంలో సగటున నీర్ వాడకమూ (తల ఒక్కంటికీ 2.7 లిట్టర్లు ఎక్కువ ద్రాతసారా వాడకము (తలవక్కంటికి 6.6 లిట్టర్లు ఎక్కువ) ఎక్కువగానే ఉన్నప్పటికీ మద్యపానం మాత్రం దేశములోని సగటు వాడకంలో సగం కూడా లేదు.

1961లో చెకోస్లావాకు పౌరుడు సగటున 2.3 లిట్టర్ల మద్యం పుచ్చుకుంటే ప్రాగ్ పౌరుడు 1.1 లిట్టర్లు మాత్రమే పుచ్చుకున్నాడు. అయితే నిషా చెయ్యని పానీయాలు ప్రాగ్‌లో ఎక్కువగా వాడుక చెయ్య బడుతున్నాయి; చెకోస్లావేకియాలో 1961 లో తలఒక్కంటికి 58 లిట్టర్లు వాడకమైతే ప్రాగ్ లో సుమారు 64 లిట్టర్లు వాడకమయాయి.

మద్యపానాన్ని తగ్గించేందుకు నిషా చేయని పానీయాల వాడకం ప్రోత్సహించ బడుతున్నది, ఇవి ఆరోగ్యానికి మంచివి, చాలా చవక కూడాను.

చెకోస్లావేకియాలో 1960తో పోల్చితే 1961లో నిషాచెయ్యని పానీయాల మొత్తం వాడకం సుమారు 5 లక్షల హెక్టోలిట్టర్లు ఎక్కువై మొత్తం 7,750,000 హెక్టోలిట్టర్లు అయింది.

ముఖ్యంగా పళ్లరసాలు, పళ్ళరసంతో చేసిన "ఓవొసెకా" అనే ప్రత్యేక పానీయమూ- వీటి వాడకం బాగా యెక్కువఅయింది. 1960లో 48వేల హెక్టోలిట్టర్ల పళ్లరసాలు వాడకమయితే 1961లో 61 వేల హెక్టోలిట్టర్లు, వాడకమయ్యాయి. అలాగే 1960లో 22వేల హెక్టోలిట్టర్ల "ఓవొసెకా" పానీయం వాడకమైతే 1961లో 30 వేల టన్నుల హెక్టోలిట్టర్ల వాడకమయాయి. 1960లో యిలాంటి పానీయాల తలసరివాడకం 52.6 లిట్టర్లయితే 1961లో 58 లిట్టర్లయింది. చెకోస్లావేకియాలో మద్యపాన వ్యతిరేక కేంద్రాల వలనే ధూమపాన వ్యతిరేక కేంద్రాలు కూడా నెలకొల్ప బడ్డాయి. ధూమపానాన్ని ఎలా మానివేయడమో సలహాయిచ్చేందుకు ప్రస్తుతం 11 కేంద్రాలున్నాయి.

చెకోస్లావేకియాలో ధూమపానాన్నీ మద్యపానాన్నీ గర్వకారణాలుగా ఎవరూ భావించరు. వాటిని వ్యాధులుగా పరిగణిస్తారు.

## భూకంపాలకు తట్టుకునే ఇళ్ళు

తుర్కమేనియా రాజధాని అష్కాబాద్ అందమైన నగరం. 1948 లో పెద్ద భూకంపం వచ్చినతరవాత యీ నగరంలో విశాలమైన రోడ్లకిరువైపక్కలా పెద్ద పెద్ద భవనాలు, వేలకొద్దీ నివాసగృహాలూ నిర్మించబడ్డాయి.

అయితే, స్వభావాదిభేదాలోవున్న మూడంతస్థుల భవనం నగర ప్రజల దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షిస్తూ ది. భూకంపాలకు తట్టుకునే పునాదులతో ప్రపంచంలో మొట్టమొదట నిర్మించబడిన భవనమిది. ఎంతపెద్ద భూకంపమొచ్చినా దానికేమీ ప్రమాదంలేదు.

ఈ భవనానికి రెండురకాల రీన్ ఫోర్స్‌డ్ కాంక్రీట్ స్తంభాలు పునాదిగావుటాయి. ఒకరకం స్తంభాలు భూమిలో స్థిరముగా నిర్మించబడతాయి. రెండవరకం స్తంభాలు భవనానికి దిగువ ఉక్కుబోల్టులతో కట్టబడి స్ప్రింగులతో వ్రేలాడుతూ వుంటాయి. ఆ స్ప్రింగులు దిగువనున్న స్తంభాలమీద నిలబడి వుటాయి.

ఈ రెండురకాల స్తంభాలమధ్య స్ప్రింగులేకాకుండా దట్టమైన గాలి "దిండు" వుంటుంది. ఇటిప్రక్క భూమిమీదినుండి పునాదులవరకూ నిర్మించబడిన ఒక పొడగముగుండా లోపలికి గాలి వస్తుంది. భూకంపము వస్తే భూమిలో స్థిరంగావున్న స్తంభాలు కదులుతాయిగాని స్ప్రింగులవల్లనూ, గాలి "దిండు"వల్లనూ పైనున్న భవనానికి ప్రమాదముండదు. రోవియట్ ఇంజినీర్లు యిటువంటిదే మరొక అయిదంతస్థుల భవన నిర్మాణానికి ప్లాను తయారు చేశారు.

## పాము విషంతో మందుల తయారీ

పాముకాటుకు వైద్యావసరాలకోసం ఉపయోగించటానికి ఉజ్బెకిస్తాన్‌లో చాలా కాలముగా పరిశోధనలు జరుగుతున్నాయి. త్రాచుపాము గరళంతో తయారుచేసిన కొన్ని మందులతో తామ్మెంటుకు చెందిన డాక్టరు అర్తవాజిద్ ఉబ్బస వ్యాధినీ, నరాల జబ్బులనూ నయంచేశారు.

ఆయన తయారుచేసిన "కోబ్రాటాక్సిన్" అనే మందు వైద్యరంగంలో బహుళముగా ఉపయోగింప బడుతున్నది. సర్పాపడగ గుర్తుగల ఇతర మందులుకూడా బహుళ ప్రచారంలోకి వచ్చాయి. వివిధ రకాల పాముల విషాలు వివిధరకాల వ్యాధులకు ఉపయోగింప బడుతున్నవి.

## గరళానికి గిరాకి

పాము విషానికి యిప్పుడు గిరాకీ చాలా పెరుగుతున్నది. ఇతకాలం మానవులకు భయకారణంగా ఉంటూ వచ్చిన పాము విషం అనేక మంచి విషయాలకు కూడా ఉపయోగపడుతుందన్న భవిష్యత్తు ఋజువుచేస్తుంది.

కాని యీవిషయాన్ని సాధించటం సులభమైన పనికాదు. మొదటివిషయం ఏమిటంటే పాములు బతికి లుగా ఉన్నప్పుడు వాటి సంఖ్య ఎక్కువగా వృద్ధిపొందదు. రెండవది ప్రాణాంతకమైన గరళాన్ని అవితమంతట తామై విసర్జించవు.

ఉజ్బెక్ జంతుశాస్త్ర విద్యాసంస్థ తామ్మెంట్‌లో పాముల పెంపకానికి ఒక సంస్థను స్థాపించింది. పాములు బ్రతకటానికి అనుకూల ప్రకృతి పరిస్థితులు ఉటాయన్న ఉద్దేశ్యంతో ఆ సంస్థ తామ్మెంట్‌లో స్థాపింపబడింది.

ఈ సంస్థ ఎనిమిది హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్నది. చలికాలంలో పాములను ఉంచటానికి ఇందులో రెండుపెద్ద హాలులు ఉన్నాయి. పాముల విషాన్ని తీయటానికి ప్రత్యేకంగా గదులుఉన్నాయి. వేసవి కాలంలో విడివిడిగా ఆరు భాగాల్లో ఆరురకాల పాములు ఉంచబడుతాయి.

త్రాచుపాములు మరికొన్ని రకాల పాములు పుట్టలో ఉండాలని కోరుకాయి. గాబట్టి వాటికోసం కృత్రిమపుపుట్టలు నిర్మింపబడుతాయి. పనిరిక పాములు ఉండటంకోసం ప్రాణాలాలలలు పెంచబడుతాయి.

## గరళం తీసేపద్ధతి

గరళం నెలకొక పర్యాయం తీయబడుతుంది. ఒలెగ్ సుదరే అనే అతడు పాముయే యీ పనిని చేస్తుంటాడు. ఏ పాముూ అతని చేతుల్లోంచి తప్పించుకుపోలేదు. పామును పట్టుకొని దవడల దగ్గర కొద్దిగా నత్తుతాడు. అలాచేయగానే పాము నోటిని తెరుస్తుంది. పారదర్శకమైన ఒక పళ్ళెన్ని పాము కరిచేటట్టు ఒలెగ్ సుదరే చేస్తాడు. అప్పుడు విషమంతా పళ్ళెంలో పడుతుంది.

కాని దాని నోటిలోని విషపుతిత్తులలోని విషమంతా పూర్తిగా యీ విధంగారాదు. ఒలెగ్ నమ్ముదిగా అతిత్తులను సవరదీస్తాడు. అప్పుడు మిగిలిన విషమంతా పళ్ళెంలోకి చుక్కలుచుక్కలుగా పడుతుంది. ఈ సవరదీసే పద్ధతికి బదులుగా యిటీవల ఎలెక్ట్రిక్ కరెంటు ఉపయోగించే పద్ధతి అవలంబింపబడుతున్నది.

ఈ గరళంలో బ్రహ్మాండమైన శక్తి ఉన్నది. వివిధ రకాల గరళం వివిధ రకాలుగా పనిచేస్తుంది. త్రాచుపాము కాటు కేంద్ర నాడీమండలంమీద దెబ్బ తీస్తుంది. రేటిల్ స్నేక్ అనే జాతి పాము కరిస్తే రక్తప్రసారం విచ్ఛిత్తిని పొందుతుంది.

విజ్ఞాన శాస్త్రజ్ఞులు యీ విషాలతోనే పాము కాటులకు మందులను రూపొందిస్తున్నారు. ఈ మందులు పెద్ద యెత్తున ఆసియా ఆఫ్రికా దేశాలకు పంపబడుతున్నాయి. వాటి ప్రయోగంతో వేలాదిమంది ప్రాణాలురక్షింపబడుతున్నాయి.

## చందమామలో వెయ్యి డిగ్రీల వేడి

చందమామలోపల వేడిగానే వుంటుంది. ఆ వేడిమి 1000 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకూ కూడా వుంటుంది. ఈ విషయాన్ని గోర్కీ రేడియో ఫిజిక్సు ఇన్‌స్టిట్యూట్‌లోని పరిశోధకులు కనుక్కొన్నారు.

కొత్తగా తెలుసుకున్న సమాచారాన్ని బట్టి చంద్రుని పైపొర దుమ్ము కాదని, మనభూమిమీద వుండే ఎల్యుమోసిలికేట్ లాంటి ఘనపదార్థమని తెలిసింది. ఇంతకుముందు అది అగ్నిపర్వతం చేసిన తర్వాత మిగిలే బూడిదతో ఏర్పడిందని అనుకునేవారు.

ఇప్పుడది కాదని దానిలో నూటికి 60-65పాళ్ళ వరకూ సిలికా వుంటుందనీ, 20 - 15 పాళ్ల ఎల్యుమినా వుంటుందనీ, మిగతా20పాళ్ళు పొటాషియం, సోడియం, కాల్సియం, ఇనుం మెగ్నీషియం ఆక్సైడులుంటాయని రూఢిగా చెప్పవచ్చు, ఇది మన భూమిమీద వున్న కొండరాయిలాగ గట్టిగా వుండకుండా సూక్ష్మరంధ్రాలు గలదిగా వుంటుంది.

ఈ కొత్త పదార్థానికి పేరేమిటో తెలియదు. రోవియట్ పరిశోధకులు మాత్రం "లూనాట్"అని పేరుపెట్టారు.

తర్వాత దాని రేడియో ఉష్ణప్రసారాన్ని తెలుసుకోడానికి పరిశోధనలు చేశారు. దానిప్రకారం 70 అడుగులు లోతుకి పోతే అక్కడి ఉష్ణోగ్రత పైపొర ఉష్ణోగ్రత కంటె 30 డిగ్రీలు ఎక్కువ వుంటుందని తెల్సింది.

అంటే దాదాపు అడుగుకి అరడిగ్రీ చొప్పున పెరుగుతోందన్నమాట. ఇది సరిగ్గా భూమిలోపలి భాగము నుంచి ప్రసారితమయ్యే ఉష్ణప్రవాహసాంద్రత ఎంతవుందో అంతేవుంది.

కాని పరిమాణ సాంద్రతనుచూస్తే మాత్రం చంద్రునిలోని ఉష్ణోత్పత్తి భూమిలోని ఉష్ణోత్పత్తి కంటె 5-6 రెట్లు ఎక్కువగా వున్నట్లు కనబడుతోంది.

ఈ ఉష్ణప్రవాహము అక్కడి కొండరాళ్ళలోని రేడియో యాక్టివ్ పదార్థాలు విడిపోతూ వుండడం (డిసింటిగ్రేషన్, మూలముగానే సంభవించిదిఅయితే చందమామలో రేడియో యాక్టివ్ పదార్థాలు భూమిమీద కంటె 5-6 రెట్లు ఎక్కువగా కేంద్రీకృతమై వుండి వుండాలి.

దీనినిబట్టి 35మైళ్ళ లోతుకుపోతే అక్కడి ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెంటిగ్రేడు వుండి వుండాలి.

## ఎలక్ట్రానిక్ నర్సు

ఫెడరల్ జర్మన్ రిపబ్లికులో కొత్తగా కనిపెట్టిన యంత్రసహాయం వల్ల యికముందు ఆస్పత్రులలో పక్షవాతావస్థలోవున్న రోగులు గురిచి నర్స్ ఒకచోట కూర్చొని నిరంతరం తెల్సుకోడానికి వీలవుతుంది.

ఈకొత్త యంత్రం రోగుల శ్వాస రేచరు, బ్లడ్ ప్రెషర్, నాడి దడుకు, ఎప్పటి కప్పుడు నర్సు లేక డాక్టరు కూర్చునే గదిలో ఏర్పాటుచేసిన బల్లమీద కనపరుస్తూ ఉంటుంది.

రోగి ఎలావున్నాడో చూడాలంటే ఒకమీటరొక్కటే అతనిబొమ్మ అదేగదిలో ఏర్పాటుచేసిన ఒక అద్దంలో కనపడుతుంది.

అదుచేత నర్సు గడియ గడియకీ, రోగుల దగ్గరికి వెళ్ళి టెంపరేచర్ తీసి, నాడిచూసి, పరిస్థితి తెల్సుకోవల్సిన అవసరం వుండదు. అవసరమని తోస్తే డాక్టరుకి కబురు పంపడం త్వరగా జరుగుతుంది.

పారిశుద్ధ్య అవసరాలకి ఉపయోగించేయంత్రం మరోటి కూడా ఉంది. దీనితో రోజుకి పదివేల చదరపు మీటర్ల మేర నేల తుడిచి, కడిగి, ఎండబెట్టి, పాలిష్ చేయడానికి వీలవుతుంది. దానితోపాటే క్రిమి సంహారానికి ఉపయోగించే "వేక్యూమ్ క్లీనర్" కూడాను.

అదికాక రోగుల కివ్వవల్సిన ఆహారాన్ని, వారి మంచాలవద్దకి అందించే కన్వేయర్ బెల్టు యంత్రం ఒకటిఉంది. చంటి పిల్లలని వాటంతట అవే ఊగే ఉయ్యాలలూ ఉన్నాయి.

## మత్స్యపరిశ్రమకు శబ్దసహాయం

చేపలు పట్టుకోడానికి పరిస్థితులు అనుకూలముగా వున్నదీ లేనిదీ సరిగా తెల్సుకోడానికి నేడు ఆధునిక పరికరాలెన్నో అభ్యమవుతున్నాయి. జెస్త పరిశ్రమని అతి లాభదాయకముగా చేయడానికి ఉపకరించే పద్ధతులగురించీ ముఖ్యంగా జలాంతర్గత శబ్దాలని ధ్వనినీ కనిపెట్టే విధానాల గురించీ పశ్చిమ జర్మనీలో హేంబర్గులోని జెస్త పరిశోధనా పరిషత్తులోని డాక్టర్ గస్టావ్ ఫ్రెయిటాగ్ ప్రత్యేక పరిశోధనలు సాగిస్తున్నాడు.

చేపలు, జలచరాలు, ప్రత్యేకమైన ధ్వనులు చేస్తాయన్న సంగతి జెస్తలకి అనాదిగా తెల్సినదే. దాని నాధారం చేసుకునేవారు చేపలు పట్టడానికి అనుకూలమయిన పరిస్థితులు నిర్ణయించుకుంటారు. వలల పరిసర ప్రాంతాలలో ధ్వనులుచేసి,చేపలనువలలువేసినచోటికి తీసుకురావడం తరతరాలుగా తెల్సినదే.

మరికొందరు కొన్ని రకాల శబ్దాల ద్వారా వాటిని వలలున్న చోటికి ఆకర్షిస్తారు. కాగా వలలున్నచోట, నిశ్శబ్దంగా వుండాలన్న మాట కూడా వారికి తెల్సినదే.

నేడు జెస్తపరిశ్రమల గురించిన పరిశోధనలకోసం శాస్త్రజ్ఞులు ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో లోకల అడుగుల మైక్రోఫోనులు, హైడ్రోఫోన్లు, టేప్ రికార్డర్లు మొదలయిన పరికరాలతో సముద్రాలలో సంచరిస్తున్నారు.

చేపలకిపేసే ఎర రూపంలోవుండే ఆ మైక్రోఫోనుని సముద్రంలో వేసి నేరు లోతులలోనికి వదిలి పెడతారు. ఆ ఎర ఏమిటో తెల్సుకోవడం కోసం, అప్పుడప్పుడు, పెద్ద పెద్ద తిమింగిలాలు, సొరచేపలు, లోకల జెనకేవస్తాయని అవి చేసే శబ్దాలని రికార్డు చేయగలిగామనీ, డాక్టర్ ఫ్రెయిటాగ్ తెలియచేశారు.

ఇతవరకూ యీ పరిశోధనల ఫలితంగా 46 రకాల చేపల అలవాట్లని తెల్సుకుని, వాటి ధ్వనులని రికార్డు చేశారు.

## 47 పౌండ్లు పాలిచ్చే ఆవు

బొంబాయి, మే 5

పూనాజిల్లాలోని ఒకఆశ్రమ గోశాలలోఉన్న ఒక ఆవు 47 పౌండ్ల పాలు ఇస్తున్నట్లు తెలుస్తున్నది.

"భేను" అనే ఈ ఆవుకు రేంద్ర గోసంవర్ధన సంఘము రు. 2 వేలుబహుమతి ఇచ్చింది. ప్రకృతి చికిత్సాలయములో విశ్రాంతిగానికై ఈ ఆశ్రమం ఇటువంటి ఆవులను పెంచుతున్నది.

## కాంగ్రెస్ సేవాదళ్ శిక్షణ శిబిరం

మే ఆఖరువారంలో నగరంలో ప్రారంభం

హైదరాబాదు, మే 5

అఖిలభారత కాంగ్రెసు సంస్థకు చెందిన సేవాదళ విభాగపు విస్తరణ కార్యక్రమాలను అమలుపరచే సంకల్పముతో నగరంలో 15 రోజులపాటు కాంగ్రెసు సేవాదళ శిక్షణశిబిరం నిర్వహించబడుతుందని రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు నిన్న యిక్కడ వెల్లడించారు. ఈనెల ఆఖరువారంలో శిబిరం ప్రారంభమవుతుందని దీని లో శిక్షణ పొందుటకై రాష్ట్రంలోని" ప్రతి జిల్లా కాంగ్రెసు సంఘం 5గురు కార్యకర్తలను యెంపిక చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

అవసరమైన విద్యార్థులు శరీర పుష్టివున్న కార్యకర్తలకు శిబిరంలో ప్రవేశం కల్పించబడుతుందని శిక్షణ పొందేవారికి భోజనవసతి సౌకర్యాలను రాష్ట్ర కాంగ్రెసు సంఘం కల్పిస్తుందని వారికిఅయ్యే యితర అవసరఖర్చులను ఆయా జిల్లా కాంగ్రెసు సంఘాలు భరిస్తాయని శ్రీ చొక్కారావు తెలిపారు.

## చర్మకారులకు ఋణ సహాయం

వెంటనే చేయాలని రాష్ట్రలఘు పరిశ్రమల మంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 5

జటనగరాల చర్మకారుల సంఘ అధ్యక్షులు శ్రీ ఎన్, యల్లయ్య, రాష్ట్రచర్మకారపరిశ్రమ సలహా సంఘ అధ్యక్షులు శ్రీ యం. మాధవరావు ప్రభృతులు రాష్ట్ర లఘువరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్యను కలుసుకొని సమర్పించిన మెమోరాండంలో చర్మకారులకోరకు మంజూరు చేసిన ఋణాలను వెంటనే పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మంజూరు అయిన మొత్తం పంపిణీకి సిద్ధంగావున్నదని, ఏవో కొన్ని అంతు తెలియని యిబ్బందులవల్ల ఋణాల పంపిణీ యింతవరకు జరుగలేదని యీ డబ్బును సకాలములో పంచకపోతే చర్మకారులు అనేక యిబ్బందులకు గురికావలసి వస్తుందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తంచేశారు. వేసవికాలం చర్మ కార్మికులకు అనువయిన కాలమని వర్షాకాల వస్త్రే వృత్తిరీత్యా చర్మకారులు పెక్కు సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందని శ్రీ ఎన్.ఎల్లయ్య ప్రభృతులు మెమోరాండంలో పేర్కొన్నారు.

## బంగాళాదుంపకు పట్టే తెగులు నివారణ

మాస్కో, మే 5

బంగాళాదుంప పంటకు పట్టే ఒక రకం తీవ్రమైన తెగులును నివారించడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు ఒక కొత్త పద్ధతి కనుగొన్నారు.

ఈ వ్యాధిని కలుగజేసే క్రిములు మట్టిలో వుంటాయి. ఎన్ని రసాయనిక పదార్థాలను వేసినా దీనిని నివారించడము సాధ్యము కాలేదు.

వాటిని చంపివేయగల యి కొక రకం క్రిములను శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. ఈ క్రిములు విడిచిపెట్టే ఒక రకం పదార్థం వ్యాధి క్రిములు పెరగకుండా అరికడుతుంది.

ఈ క్రిములువిడిచే పదార్థాన్ని లేబరేటరీలో తయారుచేసి ప్రయోగాలు చేశారు. ప్రయోగాలు జయప్రదమయాయి.

ఈ పదార్థంవల్ల మనుషులకుగాని జంతువులకుగాని ఎటువంటి హానీ జరగదు.

## జర్మనీలో పాలు ఎక్కువ తాగుతారు

పాశ్చాత్య దేశాలలో ముఖ్యంగా శీతల దేశాలలో ప్రజలు పాలకన్న "బీర్" ఎక్కువ తాగుతారని ప్రతీతి. కాని జర్మనీలో యిది నిజంకాదనీ ప్రజలు బీరుకన్న పాలే ఎక్కువ తాగుతారనీ మన్‌స్టర్ వ్యవసాయ సంఘం వారు నిరూపించారు.

జర్మనీలో బీర్ వాడకం క్రమేణా పెరుగుతున్నా, 1960-61 సంవత్సరం, పాలు, మీగడ వాడకం సగటున వ్యక్తికి 10.3 కిలో గ్రాములకి పైగా వుండనీ, బీరువాడకం 9.5 లిట్టర్లు మాత్రమేఉండ వచ్చునని లెక్కలు చేశారు.

నిజామాబాద్ సహకార చక్కెర ఫ్యాక్టరీ

# రు. 10 లక్షలమేరకు వాటాల లక్ష్యం పూర్తి

## ప్రభుత్వంచే డైరెక్టర్లబోర్డు నియామకం

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

నిజామాబాద్, మే 5

నిజామాబాద్ సమీపంలో సహకార పద్ధతిన ఫ్యాక్టరీనిర్మాణం అతిచురుకుగా సాగుతున్నది. ప్రభుత్వం నిర్దిష్ట పరచిన 10 లక్షల రూపాయలవాటాల లక్ష్యం పూర్తి అయినదని అధికారవర్గముల ద్వారా తెలిసినది. ప్రభుత్వం ఈదిగువ వారితో ఒక డైరెక్టర్ల బోర్డును నియమించినట్లు అధికారప్రకటన జారీఅయినది. శ్రీ సాయిరెడ్డి అధ్యక్షులు, శ్రీ కాశీనాథ్‌రావు ముఖ్ పాల్ ఉపాధ్యక్షులు, డైరెక్టర్లుగా శ్రీయుతులు మన్ మోహన్ రెడ్డి (ఆర్మూర్), డా॥ కె. వి. రెడ్డి (బోధన్), విఠల్ రెడ్డి (జాన్‌స్వాడ్), రాంచంద్ర రెడ్డి (నిజామాబాద్), కృష్ణమూర్తి(నవీపేట్), రేణుకాదాస్ (ఎడ్‌పల్లి), శ్రీనివాసరావు (బోధన్), ఎ. జగ్గారావు.

## మద్రాసులో కార్మిక నిపుణుల గోష్ఠి

మద్రాసు, మే 5

ఇక్కడ ప్రారంభమైన కార్మిక నిపుణుల గోష్ఠిలో ఇండియా అమెరికావంటి త్వరితగతిని మారుతున్న సమాజాలలో కార్మిక వ్యవస్థ నిర్వహిస్తున్న భూమికను గురించి చర్చిస్తున్నారు.

అమెరికా సమాచార కార్యాలయము ఆధ్వర్యాన "మారుతున్న ప్రపంచంలో కార్మికవ్యవస్థ ప్రభావం" గురించి రెండురోజులపాటు జరుగుతున్న ఆ గోష్ఠిలో దక్షిణ భారతదేశానికి చెందిన ప్రముఖ కార్మికనిపుణులు పారిశ్రామిక సంఘాల అధికారులు, విద్యావేత్తలు సుమారు 50 మంది పాల్గొంటున్నారు.

ఆ గోష్ఠికి, ఇల్లినాయ్ యూనివర్సిటీ కార్మిక, పారిశ్రామిక సంబంధాల ప్రొఫెసరు డా॥డబ్ల్యు. ఈ. చామర్సుఅధ్యక్షతవహిస్తున్నారు."హిందూ" పత్రిక డిప్యూటీ ఎడిటరు శ్రీ ఎ. కె. నరసిహన్, కాంటన్(న్యూయార్కు) లోనే నెయింట్ లారెన్స్ యూనివర్సిటీ ఎకనమిక్సు ప్రొఫెసర్ డా. జాన్ కె. కార్టల్ తమ దేశాల్లో ఇటీవల జరుగుతున్న మార్పులు కార్మిక సంబంధాలమీద వాటి ప్రభావం గురించి ఈ ఉదయం చర్చించారు.

డా॥ చామర్సు ప్రసంగిస్తూ ఇండియా-అమెరికాల్లో జరుగుతున్న ప్రముఖ మార్పులకు అనుగుణముగా కార్మిక వ్యవస్థ ఎలా మెలగుతున్నదీ ఆ గోష్ఠితో చర్చించాలని అన్నారు.

మద్రాసులో అమెరికా సమాచార కార్యాలయ డైరెక్టరు శ్రీ రెనో షెపిన్ ఆహూతులకు స్వాగత చెబుతూ ఇండియాలో ఇలాటి గోష్ఠులు జరగటము ఇది మూడోపర్యాయమనీ అమెరికాలో 30 సంవత్సరాలనాడు ఫ్రాంక్లిన్ డి. రూజ్వెల్టు ప్రెసిడెంటు పదవి తొలగా స్వీకరణ జ్ఞాపకార్థం ఇది జరుగుతున్నదనే చెప్పారు, ఇతవరకూ జరిగిన బ్రహ్మాండమైన మార్పులు కార్మిక యాజమాన్య సంబంధాలమీద వాటి ప్రభావం గురించి చర్చించే ధ్యేయంతో ఈ గోష్ఠి జరుగుతున్నదనీ శ్రీ షెపిన్ అన్నారు.

ఫ్రాంక్లిన్ రూజ్వెల్టు పేరును ఈ గోష్ఠితో కలపటం అన్ని విధాల తగి ఉన్నదని శ్రీ నరసింహన్ అన్నారు. ప్రజాస్వామికఅభివృద్ధి"వివేకదృష్ట్యా తగిన వ్యవస్థగా విజయవంతమైనది" అని రూజ్వెల్టు నిరూపించారు. ప్రజాస్వామిక సిద్ధాంతాల పరంగా అలాటి ఆర్థికాభివృద్ధి చెందుతున్న భారతదేశం అమెరికాలో రూజ్వెల్టు నాయకత్వం క్రింద సాధించిన విజయాలు సిద్ధించిన లక్ష్యాల మూలంగా ఎంతో తెలుసుకోవలసి ఉన్నదని అన్నారాయన.

### కార్మికోద్యమ అభివృద్ధి ఇండియా దోహదం

ఇండియాలో రాజకీయ పరిస్థితి కార్మిక వ్యవస్థలను గురించి శ్రీ నరసింహన్ చర్చిస్తూ సంపూర్ణ ప్రజాస్వామిక విధానంలో ముందజవేస్తున్న ఈ దేశం కార్మికోద్యమ ఆశయాల అభివృద్ధికి దోహదం చేకూరుస్తుందన్నారు. బలసంవాద ప్రభావం కొంతవరకుగల ఆర్థిక వ్యవస్థకూ, ఆధునిక ఆర్థిక వ్యవస్థకూగల వ్యత్యాసాన్ని పూడ్చడానికి ఇండియా కృషిచేస్తున్నది.

లేలివిలేటలతో నిర్మాణాత్మకంగా ఆర్థిక కార్యక్రమాలను పరిశీలించి, విమర్శించడంలో కార్మిక వ్యవస్థ ప్రముఖ భూమిక నిర్వహించవలసి ఉన్నది. ఉదాహరణకు వేతనాల పెంచి పుమీద సూటిగా ప్రభావంగల ప్రయోజనాలవంటి ఆర్థిక విషయాలను సరిగా గమనించేందుకు కార్మికవ్యవస్థ తగిన జాగ్రత్తతో ఉండాలి.

జాతీయం చేయటం, సాంకేతిక పారిశ్రామిక మార్పులవంటి సమస్యలను పరిష్కరించేటప్పుడు కార్మిక వ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించవలసిఉంటుందని శ్రీ నరసిహన్ అన్నారు. వృత్తి సంఘాల నిపుణులుగా కార్మికులు తయారవటం గురించి కూడా ఆయన చర్చించారు.

మ్యుడి సంప్రదింపులు, సాంఘిక భద్రత, ఉద్యోగ సేవరణల విషయాలలో అమెరికన్ కార్మిక వ్యవస్థ గత 30 సంవత్సరాలలో ఎన్నో ప్రముఖ విజయాలు సాధించినదని డాక్టర్ కార్లల్ తెప్పారు.

ఈ లక్ష్యసాధన కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు అనేక విషయాలు అమలుజరిపిం ది. అయినప్పటికీ కార్మిక సమస్యలు ఇంకా అమెరికాలో కానవస్తూనే ఉన్నవని అన్నారాయన. ఒకటి మారుతున్న నిరుద్యోగ సమస్యలు, రెండు ఉమ్మడి సంప్రదింపుల విధానంలో ప్రజలకుగల నమ్మకంలో పస్పష్ట సన్నిహిత్త పరిస్థితి. ఈ రెండురంగాల్లో ఆ పరిస్థితులు పొడసూపుతున్నాయి.

## బి. సి. సి. కి చెందిన 2 హెలికాప్టర్లు కూల్చివేత

వియన్నా, మే 5

ఇంటర్నేషనల్ కంట్రోల్ కమిషన్‌కు చెందిన 2 హెలికాప్టర్లు ఫూలో సెవెన్ బ్రిడ్జి దాపులలో నిన్న కూల్చబడ్డాయి. ఈ హెలికాప్టర్లను కూల్చిన దెవరైనదీ వెంటనే తెలియలేదు.

లావోస్ లోని ఇంటర్నేషనల్ కంట్రోల్ కమిషన్‌కు చెందిన 2హెలికాప్టర్లను పాథెట్ లావోస్‌లోని కమ్యూనిస్టు అనుకూల వర్గాలుకూల్చివేసినట్లు తనకు అందిన తొలి సమాచార లోసూచన ప్రాయంగా చెలిపినట్లు యు ఎస్. స్టేట్ డిపార్టుమెంటు నిన్న తెల్పాన్నది.

ఈ సంఘటనను ఉద్రిక్త కలిగిచే దురదృష్టకరమైన సంఘటనగా డిపార్టుమెంటు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

## దేశపటాలను తయారు చేసే ఎలెక్ట్రానిక్ పరికరము

లండన్, మే 5

ఇప్పుడు వాడుకలో ఉన్న దేశపటాలను తయారు చేసే యంత్రాశకంటే త్వరగా దేశపటములను తయారు నేసే యంత్రమునుహిట్లంగ్టన్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని టోలి మెకుఇనిస్ ఎలెక్ట్రానిక్సు సంస్థ తయారు చేస్తున్నది. ఈ యంత్రమును తయారు చేసే కృషిలో ఆక్సఫర్డ్‌యూనివర్సిటీ ప్రెస్‌తో గత మూడు సంవత్సరాలుగా సహకరించుచున్నది. ఈ సంస్థ యంత్రం నిర్మాణం వచ్చేవేసవి ఆఖరికి పూర్తి అవుతుంది.

జాతీయ రక్షణ నిధి

# మధునూరులో రెవెన్యూ మంత్రికి 25 వేలు సమర్పణ

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాద్, మే 5

రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఇటీవల ఇక్కడికి వచ్చిన సందర్భంలో మధునూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ రామారావు తమ్మెవార్ రు. 25 వేల చెక్కు రక్షణ నిధికిగాను మంత్రికి సమర్పించారు.

రెవెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఇక్కడొక బహిరంగ సభలో పాల్గొనగలరు. మధునూరు తాలూకాలో పంటలు సరిగా పండలేదని సమస్త్రిచిక మెమోరాండమునకు మంత్రి జవాబు ఇస్తూ 50 శాతం రెవెన్యూ సిస్తు తగ్గించగలమని చెప్పారు. పైసభకు స్థానిక ఎం. ఎల్. ఏ. శ్రీ నాగనాథ్ తమ్మెవార్ అధ్యక్షత వహించారు.

## నిజామాబాదులో సాయం కళాశాల ఏర్పాటుకు విద్యామంత్రి హామీ

(గోలకొండపత్రిక విలేఖరి)

నిజామాబాద్, మే 5

నిజామాబాద్ పట్టణములో సాయం కళాశాల ఏర్పాటుచేయుటకు తగినన్ని వసతులు ఉన్నాయని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి అధ్వర్యంలో ఒక రాయబారవర్గము విద్యామంత్రి శ్రీ పి. వి. రాజుతో విన్నవించుకొనగా, మంత్రి కళాశాల ఏర్పాటుచేసే విషయము హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

## దేశంలో బేసిక్ విద్య వైఫల్యం

విద్యామంత్రి శ్రీ మాలి ఒప్పుకోలు

ఇండోర్, మే 5

సమర్థతతో, విజయవంతముగా, అమలు జరుపడానికి తగు ఉపాధ్యాయులు కోరవడ్డ కారణముగానే బేసిక్ విద్య విఫలమైనదని కేంద్ర విద్యాశాఖ మంత్రి డా॥ శ్రీ మాలి నిన్న ఇక్కడ చెప్పారు.

బేసికు విద్య ఆలక్ష్యము ఉత్తమమైనదని కొంతకాలముపాటు అర్హులైన ఉపాధ్యాయులు లభించిన పక్షములో, ఈ లక్ష్యానికి స్వస్తి చెప్పవలసి వస్తుందని ఆయన విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

బేసికు విద్యా కార్యక్రమాన్ని విజయవంతముగా అమల

# అల్లాదుర్గ పంచాయతీ సమితి ప్రారంభోత్సవం

## నవీన పద్ధతుల ద్వారా వ్యవసాయోత్పత్తిని పెంచాలని రెవిన్యూమంత్రి ఉద్బోధ

మెదక్, మే 5

రెవిన్యూమంత్రి శ్రీరాంచందారెడ్డి అల్లాదుర్గ పంచాయతీ సమితికి నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉత్సవానికి అనేకమంది హాజరైనారు. కలెక్టర్ శ్రీ సి. ఎన్. శాస్త్రి అధ్యక్షత వహించారు.

ఈ పంచాయతీ సమితి ఏర్పాటుతో అల్లాదుర్గ జిల్లాకు చరిత్రలో నూతనాధ్యాయ ప్రారంభమైనదని మంత్రి అభిప్రాయపడినారు.

సమితులు, జిల్లా పరిషత్తులను ఏర్పాటు చేయడంలో ప్రధానోద్దేశ్యము ఉన్నదే ఉద్యోగ్యము సామాన్య వ్యక్తికి పాలకార్యాలు సమకూర్చడమేనని మంత్రి అన్నారు.

అల్లాదుర్గ ప్రాంతంలో దారిద్ర్యాన్ని నిరక్షరాస్యతను తొలగించవలసిన బాధ్యత ఇక జిల్లాకులోని ప్రజలపై వారి ప్రతినిధులపై నుందని మంత్రి అన్నారు.

వ్యవసాయంలో కొత్త పద్ధతులను అవలంబించి, ఉత్పత్తిని పెంచాలని కర్షకులకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయోత్పత్తికి విద్యుచ్ఛక్తిని కర్షకులు వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

ఇండియాలో పశువులు అధికంగా ఉన్నప్పటికీ పాలోత్పత్తి చాలాతక్కువగా ఉందని మంత్రి అన్నారు.

అందుచుగాను పాలోత్పత్తిని పెంచాలని ఆయన చెప్పారు.

పరిషత్తు సమావేశమవుతున్న విద్యా విషయక ప్రాకార్యాలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని సలహా ఇచ్చారు.

జిల్లాకు అవసరాలను తీర్చడానికి స్వయం సహాయ కార్యక్రమంపై ప్రజలు ఆధారపడాలని అన్నారు.

డి.సి.సి. ప్రెసిడెంట్ శ్రీ లక్ష్మారెడ్డి, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ జె. రామిరెడ్డి, ఎం.ఎల్.ఏ. శ్రీ పి. రాజేంద్రారెడ్డి, కె. నరసింగరావు కూడా ప్రసంగించారు.

అంతకుపూర్వం సమితి ప్రెసిడెంట్ శ్రీ యం. హన్మయ్య మంత్రికి స్వాగతం చెప్పారు. మంత్రిని గ్రామ పొలిమేరలనుండి సమావేశ స్థలంవరకు ఊరేగింపులో తీసుకెళ్లారు.

బి. డి. ఓ. శ్రీ యం. ఎల్. చారి కృతజ్ఞతలు తెల్పారు.

## కుమ్మెర గ్రామం స్కూలులో 7వ తరగతి

ఈయేడే ప్రారంభించాలని గ్రామ సర్పంచ్ శ్రీ రాంరెడ్డి విజ్ఞప్తి

నాగర్‌కర్నూల్, మే 5

కుమ్మెర గ్రామ సర్పంచ్ శ్రీ రాంరెడ్డి యిలా వ్రాస్తున్నారు. కుమ్మెర గ్రామంలోని పాఠశాలలో నియమ 6వ తరగతి ప్రారంభించబడినది. ఈ యేర్పాటువల్ల గ్రామస్థులకే కాక చుట్టుప్రక్కల వున్న నాలుగయిదు గ్రామాలవారికి కూడా యెంతో లాభంచేకూరింది. గ్రామప్రజల సహకారంతో పాఠశాలలో ఒక గది నిర్మించబడినది. ప్రస్తుత అవసరాలు తీరుటకయి గడ్డిపట్టుతో కొన్ని గదులు యేర్పాటు చేయబడినవి. పాఠశాలకు శ్రీ వేడిపల్లి రామచంద్రారెడ్డి భూమిని విరాళముగా యిచ్చారు. ఈ సందర్భములో అయన మరికొంత భూమిని విరాళముగా యివ్వగలరని ఆశిస్తున్నారు. ఉత్సాహపరులయిన విద్యాభిమానుల తోడ్పాటుతో యీ పాఠశాల దినదినాభివృద్ధి కాగలదన్న విశ్వాసం కలిగినది, స్కూలుకు సంబంధించిన వ్యవహారాలు నిర్విఘ్నముగా సాగుటానికి జిల్లాపరిషత్తు అధికారులు విద్యా విస్తరణ శాఖాధికారులు స్కూలు ప్రధానోపాధ్యాయులు యెక్కువ శ్రద్ధతీసుకొని స్థానికులతో పాటు సమైక్యకృషిచేస్తున్నారు. వచ్చే నెల నుంచి ప్రారంభమయ్యే విద్యాసంవత్సరంలో యీ సంస్థలో 7వ తరగతి నెలకొల్పవలసిన అవసరమెంతయినా వున్నదని మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం యిది జరుగకపోతే యీ ప్రాంతానికి చెందిన బాల బాలికలు విద్యాభ్యాసం నిమిత్తం దూరప్రాంతములో వున్న పాఠశాలలకు వెళ్లవలసి వస్తుందన్న విషయాన్ని అధికారుల దృష్టికి తెస్తున్నాను.

## "భార్యాభర్తలు" సినీకథారచయితకు స్వస్థత

కొల్లూరు రాజారావు, మే 5

"భార్యాభర్తలు" సినిమా కథారచనచేసిన కె. లక్ష్మి (కలువల మనోహరరావు) గారు ఆరోగ్యవంతులై అనుమతిమీద తిరిగివచ్చారు. ఈ నెల 15వ తేదీన బంగారుపాళెం తెలుగుకామా నక్కి ప్రయాణ వెళ్లనున్నట్లు తెలిపారాయన.

## పాల్వ గ్రామంలో అగ్నిప్రమాదం

రు. 11 వేల ఆస్తి నష్టం

నిజామాబాద్, మే 5

పాల్వ గ్రామంలో 11 పూరి ఇండ్లు అగ్నికి ఆహుతి అయినవి. ఇట్టి నష్టము రు. 11 వేలు ఉండవచ్చునని అనధికార వార్త. (మా.వి)

## రాష్ట్ర మద్యనిషేధ కార్యవర్గ సమావేశం

శ్రీకాకుళం, మే 5

ఈనెల 9"ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ కార్యాచరణ సమితి సమావేశము" శ్రీ బి. రామకనకయ్య లింగేశ్వరరావు గారి అధ్యక్షతన కృష్ణాజిల్లా బాపట్లలో జరిగినది.

ఈ సందర్భంలో మద్యనిషేధ సమస్యపై ఆంధ్రలో జిల్లాలను దుకల్లుగా మారిన "నీరా" త్రైనెస్సులు రద్దు కావలయునని ప్రాయోపవేశదీక్ష (అనగానుమరణ నిరాహారదీక్ష)పూనిన శ్రీ మానేపల్లి మల్లికార్జునగుప్తగారి త్యాగమును బలపరుస్తూ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవారు 34 రోజుల తర్వాత మార్చి 7న ఐ. పి. సి. 309 సెక్షన్ క్రింద (అనగా ఆత్మహత్యా నేరారోపణగా) అరెస్టుజేసి శ్రీకాకుళం సబ్‌జైలులో నిర్బంధించి గత నెలగుప్త గారిమీద పెట్టిన కేసును ఉపసంహరించుకున్న విషయములు సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా పెక్కు తీర్మానములు ఆమోదించబడినవి.

ఈ సమావేశములకు వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైరి.

## కర్నల్ భట్టాచార్య అపీల్

ఢక్కా, మే 4

ఢక్కా హైకోర్టు నిర్ణయంపై లెఫ్టినెంట్ కర్నల్ భట్టాచార్య పెట్టుకున్న దరఖాస్తును పాకిస్తాన్ సుప్రీంకోర్టు విచారణకు తీసుకున్నది.

## మరకవారిపాలెం మానభంగం కేసు

నిందితునికి 9 యేండ్లు కఠినశిక్ష

తెనాలి, మే 5

"మరకవారిపాలెం మానభంగపు కేసు" తెనాలి అసిస్టెంట్ సెషన్స్‌జడ్జి శ్రీ కె. రామచంద్రరావు విచారించి గత నెల 27న తీర్పు చెప్పారు. కేసులోని నిందితుడుగా పేర్కొనబడ్డ శ్రీ పిట్టు రామకృష్ణారెడ్డి 25లు, కి 376 ఐ. పి. సి. (మానభంగం) క్రింద 3 యేండ్ల కఠిన శిక్ష విధించినట్లు అసిస్టెంట్ సెషన్స్‌జడ్జి తమ తీర్పులో పేర్కొన్నారు.

నిందితుడు శ్రీ పిట్టు రామకృష్ణారెడ్డి మానభంగం చేయబడ్డ మరకామి గమ్మ (17లు) తేపల్లి తాలూకా మరకవారిపాలెం కాపురస్తురాలని ప్రాసిక్యూషన్‌లో తెలుపబడినది. మానభంగానికి గురిఅయిన మగమ్మ తన బంధువులలో ఒకరి పిల్ల మృతి చెందినందున వారిని చూచుటకై పొన్నూరుకు సమీపంలోని కోస్కూరు గ్రామానికి వెళ్లటానికి బయలు దేరింది. ఆ గ్రామానికివెళ్ళేమార్గం ఆమెకు కొత్త కావడం వల్ల ప్రక్క గ్రామానికి వెళ్లేతున్న రామకృష్ణారెడ్డి నిందితుని తనకు త్రోవచూపి సహాయం చేయమని కోరినదని ప్రాసిక్యూషన్‌లో పేర్కొనబడినది. ఈ నేరం గత జనవరి 19న జరిగింది. వీరుభయులు త్రోవప్రయాణమై వెళ్లుతుండగా ఒక తాటితోపు దాపులో రామకృష్ణారెడ్డి మగమ్మను చంపుతానని భయపెట్టి ఆమెకు మానభంగం చేశాడని ప్రాసిక్యూషన్ కథనం. తర్వాత జరిగిన న్యాయేతర విచారణలో నిందితుడు నేరం చేసినట్లు ఆరోపించబడినది.

కోర్టు విచారణలో రామకృష్ణారెడ్డి (నిందితుడు) తాను యీ నేరం చేసినట్లు అంగీకరించుచూ గ్రామంలో వున్న కక్షలు కారణంగా తనపై యీ కేసు పెట్టబడిందన్న అభిప్రాయాన్ని తెలిపాడు.

## నైల్ నదిలో ఓడ మునక

150 మంది జలసమాధి

కైరో, మే 5

నైల్ నదిలో ఒక ఓడ మునుగుటవల్ల దానిలోవున్న 150 మంది జలసమాధి అయ్యారని మధ్యప్రాచ్య వార్తాసంస్థ ఒక ప్రకటన చేసింది.

ఎగువన ఈజిప్టులోని మఘాగా దాపులలో యీ సంఘటన జరిగినటుల వార్తలో పేర్కొనబడినది. 51 మంది శవాలు నదిలోనుండి యివరకు వెలికి తీయబడ్డాయట.



## హైద్రాబాద్-ఎ

మంగళవారం మే 7

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము, 7-20 హిందూస్థానీ సంగీత పాఠము, 7-30 సుగమ సంగీత్: భాగీరథీ శర్మ, బృందము: భజన్, 7-45 శాస్త్రీయ సంగీత్, 8-00 ఆం-వా, 8-15 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, (విజయవాడ నుండి రిలే), 1-30 వాద్యగోష్ఠి: నిలయవిద్యార్థులు. 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ వలె, 2-10 ఉ-వా, 2-30 హైద్రాబాద్ వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 నగరవాణి, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 హైదరాబాద్ వలె, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 ప్రతిలుకోరినపాటలు, 8-30 ఐ. భువనేశ్వరి: స్వాతితిరుణాళ్ కృతులు, 8-40 ఢిల్లీ నుండి రిలే, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 హరికథ (విజయవాడ నుండి రిలే, 10-30 ఆం-వా, 10-35 వాతావరణసూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

### హైద్రాబాద్-బి

89.42 మీ (3355 కిలో సై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలో సై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలో సై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, ఐ. భువనేశ్వరి, 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని (విజయవాడ నుండి రిలే), 7-45 హైద్రాబాద్ ఎ వలె, 8-30 స్వాతితిరుణాళ్: సరస్వతీ సామ్రాజ్యంగోష్ఠి 8-55 హైద్రాబాద్ ఎ వలె, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

### విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 చతురంగము కదంబ కార్యక్రమము, 7-30 కిరోరి అమోంకర్, 8-00 ఆం-వా. 8-15 దేశభక్తి గేయాలు, 8-30 స్వాతితిరుణాళ్ కృతులు: రుక్మిణీసౌందరరాజన్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము, 1-30 భారతదేశము - చైనా భూతం రూపకం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమము ఉత్తిష్ఠత స్వీయకవిత విశ్వనాథ సత్యనారాయణ, 7-45 రేడియో వార్తావాహిని (హైద్రాబాద్ నుండి రిలే), 8-00 పాంచజన్య రూపకం, 8-30 ఫిల్మ్ సంగీతం 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 రామసుగ్రీవ మైత్రి హరికథ త్యాగి రామచంద్రరావు, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

## మానసిక వ్యాధిగ్రస్తుల గృహంలో అగ్నిప్రమాదం

రాక్‌విల్లె, మే 5

ఇక్కడ మానసిక వ్యాధులకు గురయిన బాలల గృహంలో అగ్నిప్రమాదం జరిగి ఒకరు మినహా మిగతా వారంతా మరణించడమో లేక గాయపడటమో జరిగింది.

## నేడే ఎన్. సి. సి. కేడెట్ల సెలక్షన్

హైద్రాబాద్ మే 5

1963 మే 6వ తేదీనుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో అండర్ ఆఫీసర్లు, సర్జంట్ మేజర్లకు కాడర్ క్యాంపు నిర్వహించబడుతుంది. విశ్వవిద్యాలయ పరీక్షలవల్ల అర్హత గల కేడెట్లు అనేకమంది ఇంటర్వ్యూకు రాలేకపోయినందువల్ల, వారికిమరొక అవకాశం ఇవ్వాలని నిర్ణయించబడింది.

ఇదివరకు సెలెక్షన్ బోర్డులముందు ఇంటర్వ్యూకు రాలేకపోయిన అర్హత గల కాడెట్లు, ఎన్నికకొరకు 1963 మే 6వ తేదీన హైద్రాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయపు ఆవరణలోని "ఇ" హాస్టలులో ఉదయం 9 గంటలకు క్యాంప్ కమాండెంటు, కేడెట్ అండర్ ఆఫీసర్సు, సర్జంట్ మేజర్సు కేడెట్ క్యాంపుకు రావాల్సివుంటుంది ఎన్నుకోబడిన అభ్యర్థులు నేరుగా క్యాంపులో చేరుతారు. నిరాకరించబడిన అభ్యర్థులకు, దినబత్తెం, ప్రయాణబత్తెం ఇవ్వబడవు.

## మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్

వచ్చే నెలలో నగరానికి

వచ్చే సూచన

హైద్రాబాద్, మే 5

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ వచ్చేనెలలో ఇక్కడికి వస్తారని తెలుస్తున్నది. ఆయన నగరములో ఉండే సమయంలో వెనుకబడ్డ తరుగతుల ఆర్థిక సంక్షేమసంఘ మహాసభలో ప్రసంగించగలరని తలంచబడుచున్నది. వెనుకబడిన తరగతుల ఆర్థిక సంక్షేమసంఘ మహాసభను భారీఎత్తున జరుపుటకై జంటనగరాల్లోని ఈ సభ స్థల పరిధిలోకు ఇటీవల సమావేశమై ఒక సన్నాహాసంఘాన్ని ఏర్పాటుచేశారు.

## తిరుపతిలో ముఖ్యమంత్రికి స్వర్ణోత్సవం

హైద్రాబాదు, మే 5

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీనెల 18న తిరుపతికి వెళ్తారు. తిరుపతి పౌరులు ఆయనకు ఈ నెల 19న సర్వోత్సవం జరుపుతారు. ఏప్రిల్ 19వ తేదీన ముఖ్యమంత్రికి 50వ సంవత్సరాలు పూర్తిఅయి 51 వది ప్రారంభమవుతుంది. వచ్చే నెలలో యిక్కడ ఆయనకు స్వర్ణోత్సవాలు జరుగుతాయి.

## మైసూరు పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్

హైద్రాబాదు, మే 5

మైసూరురాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ యీ నెల 7వ తేదీ ఉదయం 7-30 గంటలకు బెంగుళూరు నుండి విమానములో యిక్కడకు వచ్చి మర్నాడు ఉదయం 8 గంటలకు మైసూరురాష్ట్రానికి తిరిగి చెన్నపురికి వెళ్లుతారు. నగరంలో వుండే కాలంలో ఆయనకు యిక్కడ లేక్‌వ్యూ అతిథి గృహములో బస చేస్తారు.

## రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సభలు

హైద్రాబాదు, మే 5

రాష్ట్ర ట్రేడ్ యూనియను కాంగ్రెసు వార్షిక మహాసభలు వచ్చేనెల 9, 10, 11 తేదీలలో జరుగుతాయి. అఖిల భారత ట్రేడ్ యూనియను జనరల్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే సభలను ప్రారంభిస్తారు. ఈ మహాసభలకు పెక్కుమంది ప్రతినిధులు హాజరు కాగలరని తెలుస్తున్నది.

## దేశంలో హిందీకి సముచిత స్థానం

లభించే రోజు రాగలదని

డా॥ కె. సీతారామయ్య

హైద్రాబాదు, మే 5

భారతదేశంలో హిందీని జాతీయ భాషగా గుర్తించే రోజు రాకతప్పదని ప్రముఖవిజ్ఞాన శాస్త్రవేత్త డా॥ కె. సీతారామయ్య ప్రధాని శ్రీ నెహ్రూ అభిప్రాయంతో యేకీభవిస్తున్నట్లు ఒక ప్రకటన చేశారు. రష్యా తాము పొందిన అనుభవాలను ప్రస్తావిస్తూ రష్యన్ భాషను సోవియట్ ప్రభుత్వం జాతీయ భాషగా గుర్తించినప్పటికీ అక్కడ ప్రాంతీయ భాషలు అభివృద్ధి చెందుతునే వున్నాయన్నారాయన, విశ్వవిద్యాలయస్థాయిలో కూడా విద్యాబోధ ప్రాంతీయ భాషల ద్వారానే సాగుతున్నదని శ్రీ సీతారామయ్య తమప్రకటనలో పేర్కొన్నారు. (డా॥ సీతారామయ్య రష్యానుంచి స్వదేశానికి యిటీవల వచ్చిన విషయం పాఠకులకు తెలిసినదే.) రష్యాలో భారతీయ భాషలు ప్రోత్సహించబడుచున్నవని ఆయన తెలిపారు.

## బ్యాలట్ పత్రాలపై మసానీ పేరు

పొడి అక్షరాలతో ఉండవచ్చని

రాజ్‌కోట పార్లమెంటరీ

ఉపఎన్నిక రిటర్నింగ్ ఆఫీసర్

రాజ్‌కోట్, మే 5

రాజ్‌కోట పార్లమెంటరీ నియోజకవర్గంలో జరుగనున్న ఉపఎన్నికలో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ యం. ఆర్. మసానీ పేరును మసానీ ఎ. ఆర్. బ్యాలట్ పత్రాలపై ముద్రించేదుకు రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ ఆర్. బి. [illegible] అనుమతించారు. శ్రీ మసానీ పేరు బ్యాలట్ పత్రాలలో పేర్కొన్న విధంగా తన నామినేషన్ పత్రంపై మసానీ మొదలగు రస్తూ అని వ్రాసి దానిని దాఖలు చేశారు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జెతలాల్ జోషి (శ్రీ మసానీ చేసిన అభ్యర్థనను (బ్యాలట్ పత్రాలపై పొడిఅక్షరాలతో పేరు ముద్రణ వ్యవహారంలో) [illegible] తెలుపుతూ రిటర్నింగ్ ఆఫీసరు బ్యాలట్ పత్రాలపై పేరు ముద్రించాలన్న అభిప్రాయాన్ని వెల్లడించారు. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసరు యీ సందర్భంలో యిచ్చిన ఉత్తర్వులలో గత జనరల్ ఎన్నికలలో ఎన్నికల కమీషన్ చేసిన నిర్ణయాన్ని పేర్కొన్నారు.

## హామీమరాన్ రైల్వే స్టేషనులో ప్రేలుడు పదార్థాలు పట్టుబడి

కలకత్తా, మే 5

ఉత్తర బెంగాల్‌కు చెందిన జాల్పాయిగురిజిల్లాలోని హామీమరాన్ రైల్వే స్టేషన్‌లో గత నెల 30న 315 డైనమెట్లను, 5 వందలు డిటోనేటర్లను, 3ఫ్యూజ్ కాయిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొన్నట్లు నిన్న యిక్కడికి అందిన వార్తలో తెలుపబడినది. ఈ సందర్భంలో ఒకరిని నిర్బంధంలోకి తీసుకొన్నట్లున్నూ యీ కేసు (సంఘటన) గురించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లున్నూ వార్తలో పేర్కొనబడినది


పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైన మీ కెట్టికారణమువల్ల నైన స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చోప్రా (GOVT REGD) గారిని సంప్రదించిన ప్రొత్తయ వ్యవనము, పుష్టిని పొందగలరు. మీ పెట్టి పరోక్షము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గుండ చికిత్సజరుగుచున్నది. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. షరా! ఆదివారము నాడు గూడా తెరువబడియుండును.

సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి సాయంత్రము 9 వరకు.

మేనేజర్ కులీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

నాంపల్లి చమన్, సయీదియాలాడ్జ్ ఎదుట, పల్లిగార్డెన్ రోడ్, హైద్రాబాద్- (ఆం. ప్ర.)



6 వారం

బసంత్ నటరాజ్

ఎలక్ట్రిక్ ఫిల్మ్స్ ప్రెజెంట్స్

అవకాశ

నిర్మాత: ఎం. ఎస్. రెడ్డి. నిర్వహణ: యియనాథ్

ప్రతి రోజూ 3 ఆటలు... గం॥ 6 గం॥ 9.45 గం॥



5వ వారం

బి. డి. కపూర్స్: సంగీతమయ చిత్రం

ఏదిల్ కిస్కో దూం

తా॥ శశికపూర్, రాగిణి, ఆగా, అన్వర్.

రాయల్- హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.



గృహస్థి

అత్యద్భుతసాహసోపేతమైన

కుటుంబ గాథాచిత్రము

a జెమినీ పిక్చర్

ప్యాలెస్- హైద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

నిర్మాత: ఎస్. ఎస్. వాసన్

దర్శకత్వం: కిషోర్ సాహు

సంభాషణలు: పండిట్ ముకరమ్‌శర్మ

పాటలు: షకీల్ సంగీతం: రవి

మరియు బెరార్ గాజాబాద్, జాల్నా, లాతూర్, గుల్బర్గా, నిజామాబాద్, నరసాపూర్, నాందేడ్. (BAHAR)



అద్భుతమైన 8వ సంయుక్త వారం

నవరస భరిత చిత్రం

అన్నపూర్ణావారి

చదువుకున్న అమ్మాయిలు

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

నవయుగ

నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఏ.

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

దీపక్ హైద్రాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.

అంజలి సికింద్రాబాద్ ఆటలు: 2-30, 6-15, 9-30.



నేడే చూడండి! నేడే చూడండి!

శ్రీ మురుగన్ పిక్చర్స్:

నిరపరాధి

దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి

సంగీతం: మారెళ్ళ.

తా॥ ఎ. నాగేశ్వరరావు, పద్మిని, ఇ. వి. సరోజ, రాగిణి.

కమల్ (హయిద్రాబాదు) ఆటలు: 3-00, 6-15, 9-30.

మినర్వా (సికింద్రాబాదు) ఆటలు: 6-15, 9-30.



ఆంధ్రప్రదేశ్ స్టేట్ పీపుల్స్ డిఫెన్స్ కమిటీ: సమర్పించుచున్న

రాష్ట్రంలో మహత్తర సాంస్కృతిక ప్రదర్శనం

తెలుగు ఫిలిం తారల ఉత్సవం

విజయవాడ 16-5-1963 (గాంధి మున్సిపల్ హైస్కూల్)

హైద్రాబాద్ 17-5-1963 (ఫతేమైదాన్)

కర్నూల్ 18-5-1963 (కాశిరెడ్డి వెంకటరెడ్డి మహిళా కళాశాల)

★ యన్. టి. రామారావు, నాగేశ్వరరావు, జమున, రేలంగి, కృష్ణకుమారి, ఎస్. వి. రంగారావు, జగ్గయ్య, సుమతి, పద్మనాభం, రమణారెడ్డి, జానకి, సూర్యకాంతం, రాజసులోచన.

5 నాటికలు, నృత్యములు, సంగీతము మరియు వినోద కార్యక్రమాలు కూడా గలవు.

★ ★

ఘంటసాల మరియు రఘురామయ్య పాటలు:

జాతీయ రక్షణ నిధికి పురోగమించండి:

ముందుగా మీ టిక్కెట్లు బుక్ చేసుకోండి.

హయిద్రాబాద్‌లోని ప్రదర్శనకు ప్రవేశ రుసుము:

రు. 100/- 25/- 10/- 5/- 3/-

టికెట్లు లభించు ప్రదేశములు:- (1) రాష్ట్ర సమాచార కేంద్రం, ముషీరంజాహిరోడ్, (2) ఉత్సవ కార్యాలయం, ఫతేమైదాన్.

1—5—1963 తరువాత పోస్టాఫీసునుండి టికెట్ విలువపంచె 10 రెట్లు విలువగల జాతీయ రక్షణ సర్టిఫికెట్లు కొన్నవారు ఉత్సవమునకు సంబంధించిన టికెట్లు ఉచితముగా పొందవచ్చును.

హైద్రాబాద్ ఫతేమైదాన్‌లోని, ఉత్సవ కార్యాలయపు టెలిఫోన్ నెం: 35468.

ఫతేమైదాన్ పద్ద పోస్టల్ అధికారుల ప్రత్యేక కౌంటర్ తెరిచియున్నారు. అక్కడ జాతీయ రక్షణనిధి సర్టిఫికెట్లు కొనవచ్చును.

(డి. ఐ. పి. ఆర్. ఆం. ప్ర.)

## భారతీయ భాషలలో మౌలిక వ్యాసాలు

కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ పంప్రదింపుల సంఘం సమావేశం

న్యూఢిల్లీ, మే 5

వార్తాపత్రికల ప్రయోజనార్థము భారతీయ భాషలలో మౌలిక వ్యాసాలను వ్రాయించి పంపాలని ప్రెస్ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో తలపెట్టింది.

నిన్న యిక్కడ జరిగిన కేంద్రసమాచార, రేడియో మంత్రిత్వశాఖతాయాకు ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో ఈ విషయం వెల్లడించబడింది. కేంద్ర సమాచార, రేడియో శాఖామంత్రి డా॥ బెజవాడ గోపాల రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు. ఆ శాఖ ఉపమంత్రి శ్రీ శ్యామ్ నాథ్ కూడా ఆ సమావేశానికి హాజరయ్యారు.

భారతీయ భాషలలో వెలువడే వార్తాసర్వీసులను అభివృద్ధి చేయడం అవసరమని ఒకసభ్యుడు అన్నారు.

మరొక సభ్యుడు టెలివిజన్ ఒక పటిష్ఠమయిన సామూహిక ప్రచార సాధనమనీ, టెలివిజన్ సౌకర్యాలను విస్తృతంచేసేందుకుగల అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

## సోవియట్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, మే 6

భారతదేశానికి సోవియట్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గానికి సంపుమని యు. ఎస్. ఎస్. ఆర్. సుప్రీం సోవియట్‌కు ఆహ్వానాన్ని పంపినదని లోక సభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ తెలిపారు.

## అస్సాం అసెంబ్లీ ఉపఎన్నిక ఫలితం

న్యూఢిల్లీ, మే 5

మిజోహిల్స్ జిల్లాకు చెందిన లుంగ్లెత్ నియోజకవర్గం నుంచి అస్సాం రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలో ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ లాల్ మావియా యెన్నికయినట్లు యిక్కడికి అధికారిత్యా అందినవార్తలవల్ల తెలుస్తున్నది

సెంట్రల్ రైల్వే

## నోటీసు

రవాణా ప్రమాదములలో గుడ్స్‌కు, పార్సిళ్ళకు, లగేజికి కలిగే నష్టములు, చెడిపోవుట, తగ్గిపోవుట మొదలగు నష్ట పరిహారముల కొరకు హక్కులకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరములన్నియు వెంటనే సరైన పరిష్కారము చేయుటకుగాను తెలిసే విధంగాను, స్పష్టంగాను "ఛీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (క్లెయిమ్స్) సెంట్రల్ రైల్వే-5 వ ఫ్లోర్, న్యూ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసెస్ బిల్డింగ్, డాక్టర్ దాదాభాయ్ నౌరోజీ రోడ్, బొంబాయి-1" అడ్రసుకు పంపవలసినదిగా ఇందు మూలమున ప్రజలకు తెలియజేయ బడినది.

సెంట్రల్ రైల్వే

## నోటీసు

హైదరాబాద్ గుడ్స్ మరియు పార్సిల్ ఆఫీసుల నోటీసు బోర్డులపైన ప్రకటించబడిన జాబితాల ప్రకారం హైదరాబాద్ పార్సిల్ మరియు గుడ్స్ ఆఫీసులలో వున్నట్టి ఎవరికి హక్కులేనట్టివి డెలివరీ కానట్టి పార్సిళ్ళను భారతాధ్యక్షుని తరఫున ఇండియన్ రైల్వే చట్టము 55, 56 సెక్షన్ల ప్రకారం 26-5-1963 ఆదివారం ఉ॥ 10-00 గం. బహిరంగ వేలంలో అమ్మబడును. వేలంనకుగల వస్తువుల రకము, పరిమాణం సరైనవని నిరూపించుటకు రైల్వే అధికారులు బాధ్యత వహించరు మరియు వేలమునకుగల వస్తువుల నిలిపి వేయుటకు హక్కుగలిగి యున్నారు. వేలంనకుగల ఏ వస్తువులను హైదరాబాద్ గుడ్స్ మరియు పార్సిల్ ఆఫీసులలో వేలమునకు ముందు పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.

సెంట్రల్ రైల్వే

## టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనికి పర్సంటేజ్ పద్ధతులపైన నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు 24-5-1963 మధ్యాహ్నం 13-00 గం. వరకు అందజేయవలెను.

| | పనియొక్క అంచనా ఖరీదు | కోరబడిన డిపాజిట్ పైకం |
|---|---|---|
| రఘునాథపల్లి-ఘనపురాల మధ్యన కాజ్‌వే స్టేషన్ వద్దాటు. | రు. 1,08,000/- | రు. 2,700/- |

పని ప్రారంభించుటకు ఉత్తర్వులు అందిన తేదీనుండి 9 నెలలలోపు పనిపూర్తి చేయవలెను.

ఇతర వివరములు, టెండర్ ఫారములు: రు. 2/- చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌నుండి పొందవచ్చును.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at Golkonda Printing pressHyderabad (A. P)

## కర్నూలులో చలన చిత్ర ప్రదర్శనోత్సవం

హైదరాబాద్, మే 5

భారత ప్రభుత్వ క్షేత్రప్రచార సారసంస్థ, జాతీయ రక్షణ, ప్రచారానికిగాను తీవ్రతర ఉద్యమంలో ఒక భాగంగా చలన చిత్ర ప్రదర్శనోత్సవాన్నొకదాన్ని కర్నూలులో జరుపనున్నది. మే 8 నుంచి 9 వరకు మొత్తం నాలుగు రోజులు ఈ ఉత్సవం జరుగుతుంది.

కేంద్రప్రచారశాఖ, రాష్ట్రప్రచార శాఖల తాయాకు ఆరుఫిల్ముయూనిట్లు కర్నూల్. ఆ పరిసర ప్రాంతాలలో ప్రతిరోజు డాక్యుమెంటరీ చిత్రాలను చూపుతాయి.

ఈ అత్యవసరపరిస్థితిలో దేశరక్షణ, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల పాత్రను గురించి వివరించటానికి ప్రతి రోజు ఒక గోష్ఠి గూడా నిర్వహించబడుతుంది.

కర్నూల్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిగారు మే 8 న జరిగే ప్రారంభ ఉత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

## జూర్జి కారనేషన్ పాఠశాల రజతోత్సవం

బందరు, మే 5

జార్జి కారనేషన్ ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల వార్షికోత్సవం శ్రీ ఎన్. వీరయ్య చౌదరి బి.ఎ.బిఇడి. (తూర్పు కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి) అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ లక్ష్మీనరసింహారావు నివేదిక సమర్పించారు. మాడపాటి వెంకటేశ్వరరావు జమీందారు దీనికి భూరి విరాళమిచ్చి ప్రారంభించిరి. శ్రీ మొక్కపాటి పట్టాభి రామయ్య పాఠశాలలో జరిగిన కార్యక్రమాలను వివరపరచిరి.

శ్రీ కోళ్ళపర్తి నరసింహారావు పాఠశాలచేయు కృషిని, ఆవశ్యకతను మూడు సంవత్సరము 4 వ ఫారము పెట్టకపోయిన బాలబాలికలకు కలుగు తీరని నష్టమును గురించి ఉపన్యసించిరి. శ్రీమతి వేమూరి శారద బాలికల విద్యాభివృద్ధికి యీ పాఠశాలచేయు కృషిని పొగడిరి. (స్వ. వి.)

బందరులో దొంగతనాలు

(గోలకొండపత్రిక విలేఖరి)

బందరు, మే 5

బందరు పరిసర ప్రాంతాలలో దొంగల భయం ఈమధ్య విపరీతంగా పెరిగింది.

మాస్కెట్టులో జనసందోహం హెచ్చుగా వున్నప్పుడు జేబుదొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈమధ్య ఒకరి జేబునుంచి 6 వందల రూపాయలు దొంగిలించబడినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయబడింది, వేసవి కాలం కావడంవల్ల చల్లగాలికి బయట పరుండే వేళలలో దొంగలు యిళ్లల్లో ప్రవేశించి దొంగతనాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

చిల్లరదొంగతనాల విషయం కూడా పోలీసులకు ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నట్లు తెలుస్తున్నది. బిచ్చగత్తెల వేషంలో దొందరు స్త్రీలు దోళ్ళను ఎత్తుకు పోతున్నారట.

## మస్కారా పట్నానికి తుఫాన్ తాకిడి

పదిమంది మృతి, 29 మందికి గాయాలు

అల్జీర్సు, మే 5

పశ్చిమ అల్జీరియాకు చెందిన మస్కారా పట్నంలో నిన్న సంభవించిన తుఫాన్ కారణముగా పదిమంది మృతిచెందారని, 29మంది గాయపడ్డారని స్థానిక అధికారులకు అందిన వార్తవల్ల తెలుస్తున్నది.

తుఫాన్ తాకిడికి గురిఅయిన పట్టణ జనాభా 50వేలని, నిన్న మధ్యాహ్నం 3-15లకు వచ్చిన తుఫాన్ ఒక గంట సేపు వున్నదని అధికారులు పేర్కొన్నారు.

అల్జీరియన్ దళాలు తుఫాన్ తాకిడికి గురిఅయిన పట్టణానికి వెళ్లాయని యీ లోపల ప్రమాదంలో గాయపడ్డవారికి అక్కడి ఆస్పత్రులలో చికిత్స చేయబడినదని తెలుప బడినది.

## ఉత్తరాదీయులు అభ్యసించిన దక్షిణాది పదాలు

న్యూఢిల్లీ మే 5

ఉత్తరాది భారతీయులు ఇంతవరకు ఎన్ని దక్షిణాది పదాలు నేర్చుకున్నారో తెలుసుకోవాలన్న కుతూహలం కలగడం సహజమే...

మూడేమూడు పదాలు, ఒకటి, ఇడ్లీ, రెండు దోశ, మూడు సాంబార్ - ఉత్తరాది సోదరులు నేర్చుకున్నారని రాజ్యసభలో ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎ. డి, మణి అన్నారు,

అధికార భాషా బిల్లుపై ఆయన మాట్లాడుతూ, ఉత్తర భారతములోని ప్రజలు దక్షిణాది భాషలు పెక్కింటిని తెలుసుకోవాలని అన్నారు.

దీనికోసం, పార్లమెంటు కనీసం సంవత్సరానికి ఒకసారైనా దక్షిణాదిలో సమావేశం కావాలని శ్రీ మణి సూచించారు.

## జెట్ విమానం కూలి 55 మంది మృతి

పారిస్, మే 5

కామరూన్‌లోని దౌవాలా నుండి లాగోస్ [నైజీరియా]కు నిన్న బైలుదేరిన ఫ్రెంచి జెట్ విమానం కూలిపోయిన ప్రమాదంలో అందున్న అందరూ చనిపోయినట్లు తెలుపబడింది.

ఆ విమానంలో 48 మంది ప్రయాణికులు, 7 గురు వైమానికులూ ఉన్నారు.

ఆ విమానం మౌంట్ కామరూన్ పై పడిఉండగా దర్యాప్తుబృందం చూశారు.

## జాతీయ క్రమశిక్షణ పథకానికై ఈయేడు 1.82 కోటు

న్యూఢిల్లీ, మే 5

జాతీయ క్రమశిక్షణ పథకంకొరకు వర్తమానార్థిక సంవత్సరంలో 1.82 కోట్లు కేటాయించారు. గత యేడాది యీ పథకం క్రింద ఖర్చయిన మొత్తం కన్న యిది మూడురెట్లు.

అవాంతర పరిస్థితికి అనువుగా విద్యావిధానాన్ని పునర్నిర్మించాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించి తదనుగుణంగా సత్వర చర్యలు తీసుకుంటున్నదనడానికిదే నిదర్శనం.

మూడో పంచవర్ష ప్రణాళికలో జాతీయ క్రమశిక్షణ పథకం, ఫిజికల్ ఎడ్యుకేషన్ సమగ్రకార్యక్రమాని కై 8.88 కోట్లు కేటాయింపు జరిగింది.

భారత జాతీయ హార్దిక సమైక్యతా సాధనదృష్ట్యా యువతరానికి కావలసిన క్రమశిక్షణ, ఐక్యతాదృష్టి, శరీర పుష్టిసంపాదించడానికే యీ పథకం కేంద్రవిద్యాశాఖచేప్రారంభించబడ్డది.

ఈ ఏడాది జూలైనుంచి అన్ని పాఠశాలలలోనూ యీ పథకాన్ని అమలు పరచడానికి వీలుగా, అవసరమైనంత మంది బోధకులకు తర్ఫీదు యిచ్చేందుకు యిప్పుడున్న శిక్షణ కేంద్రాలకుతోడు మరో 15 శిక్షణ కేంద్రాలకు నెలకొల్పాలని తలపెట్టబడింది. ఈ కేంద్రంలో వ్యాయామ శిక్షార్థులకు జాతీయ క్రమశిక్షణ పథకం కార్యక్రమాలలో మూడు నెలల తర్ఫీదు యిస్తారు. అప్పుడే పంచ్‌కులా, మీరట్, జబ్బల్, అమ్రావతి, ఇండోర్ లలో అయిదు కేంద్రాలు నెలకొల్పారు. ఈ పథకం క్రింద దాదాపు 2500 పాఠశాలల్లో 15 లక్షలమంది బాలలు ప్రయోజనం పొందారు. శిక్షకులు దాదాపు 4 వేలమంది.

దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారికి జాతీయ భాషలో మంచి వ్యవహారజ్ఞానం కలుగడానికి వీలుగా హిందీలోకూడా బోధన జరుగుతోంది.

అతిజాగ్రత్తగా రూపొందించినకార్యక్రమాల ద్వారా యీ పథకం బాలల శారీరక, మానసిక, నైతిక, ఆధ్యాత్మిక వికాసానికి దోహదం చేస్తోంది.

ఈపథకంక్రింద సాధనసామగ్రులూ, యూనిఫారంలూ కూడా పిల్లలకు పాఠశాలలద్వారాఅందజేస్తున్నారు. ఈ శిక్షణకు సాటుకు బాలునికి అయ్యే ఖర్చు 4 రూపాయలను మించదు.

## శ్రీమతి విజయలక్ష్మి పండిట్

మద్రాసు, మే 5

మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ రెండు దినాల పర్యటనపై యీ ఉదయం మద్రాసుకు చేరారు.

డా॥ వి. గోపాలరెడ్డి

త్రివేంద్రం, మే 5

కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రి డా॥ వి. గోపాలరెడ్డి 2దినాల పర్యటనపై యీ సాయంత్రం త్రివేంద్రం చేరారు.

# ఎవరెస్టు శిఖర ఆరోహణం

అంతర్జాతీయ రాజకీయాలనుంచి తప్పించుకుని ఒక్కసారి మహోన్నత హిమాలయ శృంగాలపైన విహరిద్దాం. అక్కడి నిరంతర హిమాచ్ఛాదితమైన అనేకహిమాలయ శృంగాలు మనస్సుకి ఆహ్లాదం కలిగిస్తాయి. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించే అప్రతిహత సాహసోపేతులతో మనం కూడా కలిసిపోదాము. వారి ఆనందోత్సాహాలలో భాగస్వాములం కావడం కంటె ఆత్మానందము మరేమి ఉంటుంది. వారిలో ఇద్దరు ఎన్నో అనూహ్యమైన ప్రమాదాలను సైతం జంకక ప్రపంచపు పైకప్పు అనదగినఎవరెస్టు శిఖరంపైన కాలుపెట్టగలిగారు. మిగతావారు ఆ మహోత్కృష్టమైన ఆశయ సాధనకు అర్రులు చాచవచ్చు. వారి కోరికలు ఫలించవచ్చును కూడాను. ఈ శిఖరాన్ని అధిరోహించడానికని అమెరికా దేశపు ఎవరెస్టు అరోహణ బృందం వారు నెలకొల్పిన ఆరవ మకాంలో ఈనాడు ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ఐతేవారు వెల్లువికే ఈఉత్సాహాన్ని వినయంతో అణచిపెడుతున్నారు జపాను యాత్రికుడు గానంచేసినట్లు పర్వతారోహకుల ప్రార్థన ఎల్లప్పుడూ మనోవాక్కాయ కర్మల మూలా తమస్సులను పవిత్రంగా ఉండనీయుమనీ ఆ పావన శృంగంపైన వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండాలనీనూ. ఈ అమెరికా దేశపు పర్వతారోహకుల బృందం నాయకుడైన శ్రీ స్మార్ బె. డైర్మన్ భార్తు నిజంగా గర్వించదగ్గ సమయము ఇది. అయినా ఆయన ఈ ఏకాంత పర్వతశృంగాధి దేవతలకు కృతజ్ఞతా పూర్వకంగా నమోవాకాలు అర్పిస్తున్నారు. ఆ అధిదేవతలేను చునీ, మంచుశాలుల ఉత్పాతాన్నీ తగ్గించి వారికి విజయకారణమైన సంగతి ఆయన ఎలా విస్మరించగలరు. ఈమహోన్నత శృంగాన్ని అధిరోహించడంలో ప్రథమ విజయం అమెరికా వారిది కానిమాటవాస్తవమే అయినా వారి విజయం మాతృప్రాయ అల్పమైనది.

ఎటువంటి వారిపైనా నారే ఆనంద ఆశ్చర్యాలతో ఉప్పొంగిపోతాయి. ఎత్తివేసే ఘనవిజయం అది. ఒకనాడు అసాధ్యమని భావించిన ఈఎవరెస్టు విజయం మొట్టమొదటిసారిగా ఎడ్మండ్ హిల్లరీ, టెన్సింగ్ సెర్పాలను వరించినపుడూ ఇదేభావం కలిగింది. ప్రతిభావికీ అదే సదేశ్లనాటిమాట. ఆ తరువాత మరో మూడేళ్లకి స్విట్జర్లండు బృందంవారు దీనిని అధిరోహించినపుడు కలిగిన భావాలూ అవే. అపవిత్రులైన పర్వతారోహకులను పర్వతాధిష్ఠాన దేవత సహించదని నేపాలు దేశీయుల నమ్మకం. మానవుడు ఈ అధిష్ఠాన దేవతను సవాలుచేసి విజయం సాధించగలగడం గర్వించదగ్గది కాదా. బహుశా ఆ అధిష్ఠాన దేవత నిలయంలోకి అడుగుపెట్టడానికి సాహసించగలగడమే ఆనందదాయకమేమో.

ఈసందర్భంలో ఎవరెస్టు విజయానికి యత్నించిన భారతీయులనుకూడా స్మరించడం ఎంతో సముచితం. పర్వతారోహణ క్రీడ మన దేశంలో ఇంకా ఆరంభదశలోనే ఉన్నది. అయినా పర్వతారోహణకు కావలసిన సాహసోపేతులకి కరువులేదు. ఇక్కడ మహోన్నత శృంగాలపైగల భీభత్స వాతావరణ పరిస్థితులు వారి ధైర్య సాహసాలను కృంగదీయ లేకపోయినాయి. విజయం పారిని పరాజయే దంటే అదుకు తప్పు వారిది కాదు. 1960లో మొట్టమొదటిసారిగా పర్వతారోహకుల బృందం ఎవరెస్టు అవరోహణానికి పూనుకుంది. అయితే శిఖరము ఏడువందల అడుగుల దూరం ఉండగా వారు వెనక్కి మళ్ళవలసి వచ్చింది. తరువాత మరో రెండేళ్ళకి మేజర్ జాన్ డమాస్ నాయకత్వాన మరోబృందం ఇందుకు పూనుకుంది. ఇందుమీదు తమ లక్ష్యాన్ని సాధించనున్న సమయంలో వాతావరణ పరిస్థితుల ప్రాబల్యంవల్ల వారు కూడా వెనక్కి తగ్గవలసివచ్చింది. కాని వారి కీర్తి కేమీ కొదవలేదు. పర్వతారోహణ విషయంలో ముఖ్యంగా గమనించవలసినది భయాన్ని అతిక్రమించ గలిగిన ధైర్య సాహసాలు, మరోసారి యత్నించాలనే పట్టుదల ఉన్నంతకాలం పరాజయం కలిగినంతమాత్రాన ఫరవాలేదు. ఒకసారి సాహసయాత్రలో విలువే తెలిసేది విజయమో, పరాజయమో కలిగినప్పుడుకాదు-మానవ సహజమైన పట్టుదలా, అన్వేషణాసక్తి ఉత్తేజితమైన పుడేదాని విలువలు అవగతం అవుతాయి. ఈభావమే పర్వతారోహకులను ఉత్తేజపరచేది. అదీ వారిలో పట్టుదలను పెంపొందించేది. మనదేశంలో ఆభావం నశించిపోతున్నది. ఇదినానాటికీ మహోజ్వలమై భాసిస్తుంది. ఒక దశాబ్దక్రితం టెన్సింగ్ నార్కే అడుగుపెట్టిన ఎవరెస్టు శిఖరాన్ని తాడూకూడా అధిరోహించాలని భారతీయులు గాఢంగా కృషిచేయడంకంటె ఇందుకు నిదర్శనము ఏమికావాలి.

ఈ ఎవరెస్టు గాఢకి అనుబంధమైన అంశం మరొకటి ఉంది. ఈశిఖరాన్ని భయంకరమైన ఉత్తర దిక్కునుండి అధిరోహించట్టు చైనావారు చెప్పుకునే సంగతేలేదు. నిజానికి చైనావారు ఆ పనిచేశారా అన్నది ఇప్పటికీ సందేహంగానే ఉండిపోయింది. చైనావారు తమవిజయ చిహ్నంగా శిఖరంపైన ప్రతిష్ఠించినట్లుచెప్పే మావోసేటుంగ్ విగ్రహాన్ని అన్వేషిస్తామని అమెరికా దేశపు బృందం నాయకుడు శ్రీ డెగన్ భర్తు ఛలోక్తిగా అన్నారు. వారికి ఆ విగ్రహం కనిపించిందా అన్నసంగతి తేలవలసి ఉంది. చైనా వారివాదములోని నిజానిజాల సంగతి ఎలాఉన్నా అమెరికావారు సాధించిన విజయాన్ని మాత్రం ప్రపంచంలో అంతా హర్షించి తీరుతారు. మానవుని ఉత్కృష్టతకు నిదర్శనమైన ఈ విజయం సర్వత్రా కీర్తించతగ్గది.

## మార్షల్ టిటోతో డీన్‌రస్క్ చర్చలు

బెల్‌గ్రేడ్ నుండి వాషింగ్టన్ ప్రయాణం

బెల్‌గ్రేడ్, మే 5

న్యూఢిల్లీనుండి యిక్కడికి వచ్చిన అమెరికన్ స్టేట్ సెక్రటరీ డీన్‌రస్క్ అమెరికా అధ్యక్షుడు కెనెడీనుండి తెచ్చినలేఖను యుగోస్లావియా అధ్యక్షుడు జోసఫ్ బ్రోజ్ టిటోకు అందజేసి నేడు వాషింగ్టన్ వెళ్ళాడు.

డీన్‌రస్క్ యిక్కడ ఒకరోజున్నాడు. అధ్యక్షుడు టిటోతోను విదేశాంగమంత్రి కోచాపాపోవికుతోను చర్చలు జరిపాడు. రష్యాతో యుగోస్లావియా అభివృద్ధికర సంబంధాలు, యుగోస్లావియా-అమెరికాల వాణిజ్యము తగ్గించగలమన్న అమెరికా కాంగ్రెసు ఆదిరి పులు ఈ చర్చల్లో పరిశీలి పబడినట్లు భావించబడుతున్నది.

కెనెడీ లేఖాంశాలేమిటో తెలియలేదు. యుగోస్లావియా తటస్థగా ఏ కూటమితోనూ సంబంధం పెట్టుకోకుండా ఉండుదన్న హామీని పునఃప్రకటించాల్సిందిగా కెనెడీ, టిటోను కోరినట్లు భావించబడుతున్నది.

గతరాత్రి రస్క్-టిటో చర్చలు జరిగినప్పుడు టిటో యీ హామీ ఇచ్చినట్లుకూడా భావించబడుతున్నది.

## డిప్యూటీ నాయకుల పదవులకు నల్గురిపోటీ

ముగ్గురు కార్యదర్శులై రంగంలో 10 మంది

న్యూఢిల్లీ, మే 5

రేపు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నూతన కార్యవర్గ ఎన్నికలు జరుగనున్నాయి. డిప్యూటీ నాయకుల పదవులకు ముఖాముఖి పోటీ జరుగనున్నది. నేటి సాయంత్రానికి అన్ని ఉపసంహరణలూ తేలిన పిమ్మట ఉన్న పరిస్థితిప్రకారం రెండు డిప్యూటీ లీడర్ల పదవులకూ నల్గురు పోటీ చేస్తున్నారు.

వారు; లోకసభను డి॥ డా॥ హరేకృష్ణ మెహతాబ్, పి.సి. దాసప్ప; రాజ్యసభనుంచి శ్రీ ఎస్. ఎ. ఖోస్, శ్రీ ఎస్. సి. కస్లీవాల్.

మూడు కార్యదర్శి పదవులకు యిప్పుడు 10 మంది రంగంలో నిలిచారు. వీరిలో 7 గురు లోకసభ నుండి, ముగ్గురు రాజ్యసభ నుండి.

కోశాధిపతి పదవికి కూడ ముఖాముఖి పోటీ జరుగుతున్నది. శ్రీ కమలనయన బజాజ్‌తో శ్రీ రామేశ్వర తాంతియా పోటీ చేస్తున్నారు.

పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ కార్యవర్గానికిగల 24 పదవులకు మొత్తం 56 గురు పోటీ చేస్తున్నారు. అసలు 78 మంది నామినేషన్లు దాఖలుచేశారుగాని మిగిలిన వారు తాము ఉపసంహరించుకున్నారు.

# నెల్లూరు నుండి మాచెర్ల మీదుగా హైదరాబాద్‌కు రైలు లైను

## ఆంధ్రప్రదేశ్ జనసంఘ వార్షిక సమావేశంలో డిమాండు

మచిలీపట్నం, మే 5

నెల్లూరు నుండి మాచెర్లమీదుగా హైదరాబాద్‌కు రైలులైను నిర్మించాలనీ, రాజమండ్రివద్ద గోదావరిపై రోడ్డువంతెన ఏర్పాటు చేయాలనీ, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వేమండలం ఉండాలనీ, ఆంధ్రప్రదేశ్ జనసంఘం డిమాండు చేసింది.

ఆంధ్రప్రదేశ్ జనసంఘ 6వవార్షిక సమావేశం నేడు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ అధ్యక్షతన జరిగింది.

ప్రాంతీయభాషల్ని అభివృద్ధికితెచ్చే విధానాన్ని అమలు పరిచేట్లు కేంద్ర ప్రభుత్వ విద్యావిధానంలో మార్పు రావాలని భారతీయ జనసంఘ రాష్ట్ర శాఖ ఆరవ వార్షిక సమావేశంలో అభ్యర్థించబడింది; గత పదిహేను సంవత్సరాలుగా ప్రాంతీయ భాషల్ని పోత్సహించడంలో కేంద్ర విఫలమైనట్లు ఒక తీర్మానంలో పేర్కొనబడింది.

పేదవారికి, మధ్యతరగతి ప్రజలకు మరింత భారం గా తయారు కాగలదు కాబట్టి నిర్బంధ డిపాజిట్లబిల్లును తొలగించి వేయాల్సినదిగా కూడా రాష్ట్ర జనసంఘ వార్షిక సమావేశంలో మరొక తీర్మానం చేయబడింది. ఇప్పటికే అధిక ధరలవల్ల, పన్నులవల్ల పేదవారు, మధ్యతరగతిప్రజల నడుం వంగిపోయిందని పేర్కొనబడింది.

ప్రభుత్వోద్యోగులు తమ స్థితిని సమర్థించుకొనే హక్కును తొలగించినట్లయింది కావున రాజ్యాంగంలో 311 నిబంధన సవరిస్తూ లేబడిన రాజ్యాంగ సవరణ బిల్లును రాష్ట్ర జనసంఘం వ్యతిరేకించింది.

ప్రయివేటు బ్యాంకు రిజర్వులను బ్యాంకు రిజర్వులుగా మార్చాలనీ, దాచిఉంచబడిన గారాన్ని ప్రభుత్వం వెలికి తేవాలనీ జనసంఘం కోరింది.

శ్రీ జూపూడి యజ్ఞనారాయణ తన అధ్యక్షోపన్యాసంలో దైనందిన దృష్టమైన సమస్యల నిధానాన్ని ఆలోచించాల్సిందిగా ప్రభుత్వాన్నికోరారు. విమానశాఖను విస్తరింపజేయాలనీ అవసరమైతే మనసేనలకు అణ్వస్త్రాలు కూడా సంతరించాలనీ, దృఢగాత్రులందరినీ సైన్యంలో చేరాలని నిర్బంధము అమలుపరచాలని శ్రీ జూపూడి యజ్ఞనారాయణ తన అధ్యక్షప్రసంగములో సూచించారు. కాశ్మీర్ విషయమై పాకిస్తాన్‌తో సమాలోచనల్ని తక్షణము ఆపివేయాలనికూడా ఆయన కోరారు.

అదనపు పన్నులను వ్యతిరేకిస్తూ శ్రీ జూపూడి ప్రభుత్వ ఉన్నతస్థాయితో సాగుతున్న వృథా వ్యయాన్ని నిరోధించాలనీ, పన్నులఎగవేతను గూడా ఆపగలగాలనీ సూచించారు.

ఎగుమతి - దిగుమతి లైసెన్సులను బహిరంగముగా వేలం వేయాలని ఆయన ప్రతిపాదించారు.

ఇంగ్లీషును అధికారభాషగా ఉంచుతులన్నందువల్ల హిందీ అభివృద్ధికి తెలుగువంటి తదితర ప్రాంతీయభాషల అభివృద్ధికి సరైన న్యాయం జరుగబోదని శ్రీ జూపూడి అభిప్రాయం వెల్లడించారు.

కృష్ణా-గోదావరీ నదీజలాల వివాదాన్ని ఆయా రాష్ట్రాలకు చెందని న్యాయమూర్తుల సంఘానికినివేదించాలనీ ఈ సంఘానికి ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షుడుగా ఉండాలనీ శ్రీ జూపూడి తన అధ్యక్షోపన్యాసములో కోరారు.

## అల్జీర్స్‌లో ప్రెసిడెంట్ నాసర్

అల్జీర్స్, మే 6

ఐక్యఅరబ్ రిపబ్లికు అధ్యక్షులు నాసర్ నిన్న ఉదయం ఇక్కడికి తమ అధ్యక్షనౌక "అల్ హాంరాహ"లో వచ్చారు. వీరికి అల్జీరియా ప్రధాని బెన్ బెల్లా స్వాగతం ఇచ్చారు.

## చక్కెర కొరత కేవలం తాత్కాలికమేనని శ్రీ థామస్ వెల్లడి

ఎర్నాకులం, మే 5

చక్కెర కంట్రోలు ఉత్తర్వు అమలు ఫలితంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పడిన చక్కెరకొరత కేవలం తాత్కాలికమేనని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎ.ఎల్. థామస్ నేడిక్కడ విలేఖరులకు చెప్పారు,

ఫ్యాక్టరీలనుండి విడుదలయిన కొత్త స్టాకు వివిధ ప్రాంతాలకు చేరినదనీ, పబ్లిక్ పంపిణీపై విధించిన ఆంక్షలుమూల్యపరిస్థితి మెరుగవుతుందనీ ఆయన అన్నారు.

శ్రీ థామస్ మూడు రోజుల పర్యటనపై ఇక్కడికి వచ్చారు.

చక్కెర స్టాకులను ఎవరైనా దాచితే, వారిపై రక్షణనిబంధనల క్రింద గట్టిచర్యలు తైకొనవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వాలపై ఉందని శ్రీ థామస్ అన్నారు. చక్కెర వ్యాపారానికి ప్రస్తుతం లైసెన్సుపద్ధతి ఉందని ఆయన చెప్పారు.

రాష్ట్ర స్థాయిలో కంట్రోలుధరకు చక్కెర పంపిణీని సక్రమంగా కొనసాగిస్తే సంతృప్తికరమైన ఫలితాలు చేకూరుతాయని ఆయన అన్నారు.

### కంట్రోలు అనివార్యం

చక్కెర కంట్రోలు అమలు తప్పకుండా అవసరమని, ఎందుకంటే దేశములో కొంత మేరకు చక్కెర విని యోగాన్ని పరిమితి చేయాలని ప్రభుత్వము అభిలషిస్తున్నదని శ్రీ థామస్ అన్నారు.


ఉచితం

2 లాంగ్ ప్లేయింగ్ రికార్డులు

1963 మే నెలలో మా పద్దకొనే ప్రతి

హెచ్. ఎమ్. వి. షెర్పా

4-స్పీడ్ రికార్డ్ ప్లేయర్

లేక

ఎవరెస్ట్-1

4-స్పీడ్ ట్రాన్సిస్టర్ రేడియో గ్రాములలో

ఉచితంగా ఇవ్వబడును

హైదరాబాద్ సుల్తాన్ బజార్ | ఆబిడ్ రోడ్ | సికింద్రాబాద్

★ కాళిదాస్ రేడియోస్ ★ బి.కె. మ్యూజిక్స్ ★ రాష్ట్రపతి రోడ్
★ నిటో రేడియో ★ చిమట్లి రేడియోస్ ★ కాళిదాస్ బి పురోహిత్
★ గ్రామఫోన్ అండ్ ఫొటోగ్రాఫిక్ సెంటర్ ★ రామచంద్ర వి. చిమట్లి నిజాంపాహిరోడ్ ★ కర్ణాటక మ్యూజిక్ హౌస్

"HIS MASTER'S VOICE" TRADE MARK REGISTERED

H.M.V. "Sherpa" MONTH

(B. A. P.)



క్రొత్తది.... శ్రేష్ఠమైనది

శ్రేష్ఠమైనది.... అభివృద్ధిచేయబడినది

స్వస్తిక్ 777 బారు సబ్బు

క్రొత్త స్వస్తిక్ 777 బారు సబ్బు అభివృద్ధి చేయబడింది. అది బట్టలను పాడుచేయదు. అది బొరువు చేకూరుస్తుంది. మరియు ఆఖరయే వరకు నురుగును యిస్తుంది.

MADE IN INDIA Swastik Oil Mills Ltd Bombay

Swastik 777

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి-1